ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 09, డిసెంబర్ 2022 16 పేజీలు





9లో...

## మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




2లో..

## చాప కింద నీరులా సింగరేణి..

# ప్రైవేట్ పరం



- సింగరేణితో కేంద్రం ఆట
- కార్మిక వర్గంలో నిరసనలు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థతో ఓ ఆట ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే దాదాపుగా నెల రోజుల క్రితం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. ఈ సభలో ఆయన సింగరేణి కాలరీస్ సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం చేయమని, అలా ప్రైవేటీకరణ చేసే ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంగా కేంద్ర ప్రభుత్వం ఒక నూతన సాంప్రదాయాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండస్ట్రీ ముందుకు వచ్చింది. ఇందులో నూతనంగా ఒక ప్రతిపాదనలు తెచ్చారు. దేశ వ్యాప్తంగా నూతనంగా చేపట్టాలని సిద్ధం చేసిన నూతన బొగు గగనులు ఓపెన్ టెండర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఈ ఓపెన్ టెండర్ విధానంలో జాతీయ అంతర్జాతీయ బొగ్గు ఉత్పాదక సంస్థలు ఎవరైనా ఈ టెండర్లలో పాల్గొనవచ్చు. అందులో టెండర్ దక్కించుకున్న సంస్థకు ఆ బొగ్గు గనులను అప్పగిస్తారు. అయితే ఇంత కాలం అలాంటి ప్రక్రియ లేదు. తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు నిక్షేపాలను అన్వేషణ చేసి ఏ ప్రాంతంలో బొగ్గు గనుల ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉంటుందని అన్ని వివరాలు తెలియపరుస్తూ కేంద్ర ప్రభుత్వానికి అనుమతి

8లో...

# బస్తీమే సవాల్

## అశ్వారావుపేట పంచాయతీలో అంతర్యుద్ధం

**ఈఓ-పాలకమండలి మధ్య ఢిష్యుం..ఢిష్యుం**

**ఎలాంటి వత్తిళ్ళకూ లొంగేది లేదన్న హరికృష్ణ**

**అవసరమైతే హైకోర్టుకు వెళతామంటున్న ఉపసర్పంచ్**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన స్థానంలోని అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్-ఉపసర్పంచ్, అలానే కార్య నిర్వహణాధికారి మధ్యన మనస్పర్థలు ముదిరిపాకాన పడ్డాయి. పాలనకు సంబంధించిన విబేధాలు పతాక స్థాయికి చేరడంతో..,పరిస్థితి చేయి దాటిపోతున్నది. ఈ రెండు విభాగాల్లో ఎవరి అధికారిక హక్కులు-బాధ్యతలు వారికున్నమాట యదార్థం. ఐతే ఇందులో అనేక అంశాల్లో ఆధిపత్య పోరు పాలకమండలి-కార్యనిర్వాహక వ్యవస్థ మధ్యన అనారోగ్యకర వాతావరణాన్ని

2లో...



## ఒడిస్సాలో ఎదురుకాల్పులు

-ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి





2లో...

## బీజేపీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

**సీపీఐ (ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు విజయ్‌రాఘవన్**

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై కోర్టు తీర్పు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు : తమ్మినేని**

**ఖమ్మం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** బీజేపీ పాలనలో ఆర్థిక, లౌకిక, రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా మారాయని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయ్‌రాఘవన్ గురువారం

## 307 పాఠశాలల్లో వచ్చే ఏడాది మార్చి వరకు పనులు పూర్తి చేయాలి

- ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్

16లో...



## చాప కింద నీరులా సింగరేణి ప్రైవేట్ పరం

(మొదటి పేజీ తరువాయి..)

కోరితే అన్ని అభ్యంతరాలు నివృత్తి చేసుకొని సింగరేణి సంస్థకే ఆ నూతన బొగ్గు గనుల తవ్వకానికి అనుమతులు కట్టబెట్టారు. కానీ ఇప్పుడు కొత్త ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం తెస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాక్‌ల కోసం అనుమతులు కోరింది. సింగరేణి అనుమతులను నిరాకరించారు. నూతనంగా పార్లమెంట్ ద్వారా తెచ్చిన రెగ్యులేటరీ అథారిటీ ప్రకారం దేశంలో ఉన్న ఖనిజ సంపద పొందడానికి కేంద్ర ప్రభుత్వానికి సర్వ అధికారాలు ఉంటాయని ఆ రెగ్యులేషన్ సారాంశం. ఈ చట్టం ప్రకారం మన సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించి ఉన్న ప్రాంతంలోని కోయగూడెం, కల్యాణి గని బ్లాక్ 6, సత్తు పల్లి బ్లాక్ 3, శ్రావణ్‌పల్లి తదితర బొగ్గు గనులు సింగరేణి కాలరీస్ పరిధిలో ఉన్నందున నూతన బ్లాక్‌లను కేటాయించాలని, ఎందుకంటే 134 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి అందులో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా ప్రతి సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి వేల కోట్ల రూపాయలు లాభాలు అర్జిస్తున్న సింగరేణి సంస్థ అన్ని విధాల అర్హత కలిగి ఉందని సింగరేణి కాలరీస్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాదిస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలానికి పెట్టిన 144 బొగ్గు బ్లాక్‌లలో ఇప్పటికే మన సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న కోయగూడెం బ్లాక్ అరవింద్ కోల్ బ్లాక్ అనే నూతన బొగ్గు ఉత్పాదక సంస్థకు కేటాయించడాన్ని సింగరేణి సంస్థతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఇందుకోసం సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ఉద్యమాలు తారాస్థాయిలో కొనసాగుతున్నాయి. సింగరేణి సంస్థ ఆధీనంలోని ఈ నాలుగు బొగ్గు బ్లాక్‌లను బేషరతుగా సింగరేణి సంస్థకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఆ నాలుగు బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలి

**- సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**

అన్ని హంగులు, అనుభవం ఉన్న సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థను కాదని నూతన బొగ్గు ఉత్పాదకత సంస్థలకు అత్యధిక బొగ్గు ఉన్న బ్లాక్‌లను కేటాయించడం పట్ల బొగ్గు రంగ పరిశ్రమ కార్మికులు మాత్రమే గాకుండా అన్ని రకాల కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ 2,30,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి సంస్థను కాదని ఇతర నూతన సంస్థలకు బొగ్గు బ్లాక్‌లను విరమించుకొని వెంటనే సింగరేణి సంస్థకు, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి, కల్యాణ్ ఖని బ్లాక్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఈ బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేయడాన్ని కూడా రాజకీయ ఎత్తుగడ అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారని ఆయన అన్నారు.

## బస్తీమే సవాల్

(మొదటి పేజీ తరువాయి..)

తెచ్చిపెడుతున్నది. మునుపెన్నడూ లేని విధంగా ఈ గ్రామ పంచాయతీలో ఒకరినొకరుచూస్తే మరొకరు ముఖం తిప్పుకుని వెళ్ళిపోయే స్థితి నెలకొన్నదంటే నమ్మబుద్ది కాదేమో. కానీ ఇది నిజం. వేలాదిమంది ప్రజలకు స్థానిక పాలన అందించాల్సిన ఈ కార్యాలయం రాజకీయాలకు నిలయమైపోయింది. పాలకమండలి అంటేనే సహజంగా రాజకీయనాయకులే. ఐతే కార్యనిర్వహణాధికారి హరికృష్ణ.., తనకు సంక్రమించిన అధికారాలను వాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల క్రమంలో, ఇక్కడ...ఎవరి అధికారాలేమిటి ? అనే ప్రశ్నలు తలెత్తి ఈ మీదుగా ఆధిపత్యపోరు మొదలైంది. ఈ సంఘర్షణ పూర్వాపరాల్లో ప్రధానమైన కొన్ని సంఘటనలను మనమిక్కడ చర్చిద్దాం.

**ముందు ఉపసర్పంచ్ వాదనను గమనిస్తే..,**

ఉపసర్పంచ్ రేమళ్ళ కేదార్‌నాథ్, ఈఓ హరికృష్ణ వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో చాలా విషయాలున్నప్పటికీ కొన్ని ప్రధానమైన విభేదాలను చూస్తే..,ఏడాదిక్రితం అశ్వారావుపేట పట్టణంలోని భద్రాచలం ప్రధానరహదారిపై తొలగించిన ఆక్రమణల నేపథ్యం చిచ్చుపెట్టిందని చెప్పవచ్చు. ఆర్అండ్‌బి రోడ్ వైడెనింగ్ కోసమని, ఇరువైపులా ఉన్న దుకాణాల అనుబంధ ఎంక్రోచ్‌మెంట్స్‌ని తీసేయాల్సి వచ్చింది. ఆ కార్యక్రమం ఇంతవరకూ సఫలంకాకపోగా...గ్రామ పంచాయతీ సర్పంచ్-ఉపసర్పంచ్‌లకు ఆర్థికంగా నష్టం తెచ్చింది. ఎలాగంటే..., ఈ వృధా కార్యక్రమానికి రూ.10లక్షల వ్యయ అంచనాలతో...,స్వయంగా ఇదే మేజర్ గ్రామ పంచాయతీ పాలకమండలి "ఏకగ్రీవ తీర్మానం" చేసింది. పనులు మొదలయ్యాయి. ఆక్రమణల తొలగింపులో మట్టిపనుల కోసం జెసిబిలను ఎంగేజ్ చేశారు. తద్వారా వచ్చిన మట్టి..,తదితర వ్యర్థాలను సర్పంచ్-ఉపసర్పంచ్‌లు, తమ ఖర్చుతో హిందూశ్మశానవాటికలోను, సంతమార్కెట్‌లోను, పేటమాలపల్లి రోడ్‌కి సైడ్‌బరమ్స్ కోసము, ప్రత్యేకంగా ట్రాక్టర్లు పెట్టుకుని తరలించారు. ఇందుకుగానూ తమకు రూ.3.70లక్షల బిల్లు రావాలని కేదార్‌నాథ్ చెబుతున్నారు. కాగా..,ఇందులో రూ.6లక్షల నిధులను ఎర్త్‌మూవర్స్ వారికి చెల్లించారని, కానీ తమ బిల్లులను మాత్రం నేటికీ చెల్లించకుండా ఈఓ హరికృష్ణ తాత్సారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము పెట్టిన పెట్టుబడులను మాత్రమే తిరిగి ఇవ్వమంటున్నందుకు, ఈఓ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇదే కాకుండా పట్టణంలోని అనేక వీధుల్లోని ఇళ్ళవారు రోడ్‌మీదకు వచ్చి "ర్యాంపులు" నిర్మించారని, వీటివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనేక ఫిర్యాదుల నేపథ్యంలో వాటిని తీసేయమని, పాలకమండలి తీర్మానం చేసినా, ఈఓ కనీసం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. ఈ పనిచేయకపోగా...,పైగా ఆయనే స్వయంగా సందుల్లోకి వెళ్ళి మాకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారని, ఇది హేయమైన చర్యగా అభివర్ణించారు. పంచాయతీ అనుమతులు లేని అనేక భవన నిర్మాణాలను ఈఓ ఉపేక్షిస్తున్నారని, కళ్ళముందు అక్రమాలు జరుగుతున్నా, గుడ్లప్పగించి చూస్తూ, అవన్నీ పూర్తయిపోయేదాకా చేష్టలుడిగి ప్రవర్తిస్తున్నారన్నారు. ఇలాంటి నిర్మాణాలను మీరు ఎలా అనుమతిస్తారని సర్పంచ్-ఉపసర్పంచ్ హోదాల్లో తాము ప్రశ్నిస్తే..," మీకు ఈ విషయంలో ఎలాంటి అధికారాలు లేవని, ఈఓ గా తాను మాత్రమే సర్వసైన్యాధ్యక్షుణ్ణి" అంటూ,, నియంతలా సమాధానాలు చెబుతున్నారని, ఒకవేళ ఇది నిజమైనా కూడా కనీసం తాము ప్రజలచేత ఎన్నుకోబడ్డ ప్రతినిధులమనే మర్యాదకూడా లేకపోతే ఎలా అని కేదార్ ప్రశ్నిస్తున్నారు. తీరా పత్రికల్లో ఇప్పుడు ఈ అక్రమ నిర్మాణాలపై వార్తలు రాగానే..,నోటీస్‌లంటూ బయలుదేరారని, మరి ఈ ఈఓ కి ఇప్పటిదాకా



ఇవి కనిపించలేదా అని నిలదీశారు. దరఖాస్తులు పెట్టుకుంటే అక్రమాలను తాను సక్రమాలు చేస్తానంటూ...,చెబుతున్నారని, 20అడుగుల వెడల్పుగల రోడ్లలోకూడా 10మీటర్ల ఎత్తుకు మించి కట్టిన భవనాలను ఈయన ఎలా రెగ్యులర్ చేస్తారో అంతుపట్టడంలేదని, మరి ఆయనకు ఆ పరిజ్ఞానం ఉన్నదో లేదో కూడా అర్థంకావట్లేదని ఎద్దేవా చేశారు. ఇలా ఎన్నో సమస్యలున్నాయని, ఏవిషయంలోనూ తమకు ఆయననుంచి కనీస గౌరవం లేకుండా పోయిందని, రహదారి అక్రమణల వ్యవహారంలో తమకు న్యాయంగా రావాల్సిన బిల్లుని మంజూరు చేయకపోతే...దీనిపై తాము హైకోర్టులో రిట్ దాఖలు చేస్తామని కేదార్‌నాథ్ తెలిపారు. మరెన్నో అంతర్గత విషయాలను కూడా అవసరాన్ని బట్టి బహిరంగ పరుస్తామని కూడా ఆయన వివరించారు.

**బస్తీమే సవాల్..తానెలాంటి తప్పు చేయలేదు :**

దీనిపై ఈఓ హరికృష్ణ కొందరు పత్రికలవారితో మాట్లాడుతూ...,తాను నియంతను కాదని, రూల్స్‌కి విరుద్ధంగా నడుచుకోకపోవడం వల్లనే తనను ఇలా చిత్రీకరిస్తున్నారన్నారు. రహదారి ఆక్రమణల విషయంలో జెసిబి యజమానులకు రూ.6లక్షల బిల్లు చెల్లించిన తరువాత తత్తిమా రూ.3.70లక్షలకు జిల్లా పంచాయతీ అధికారి అభ్యంతరం చెప్పారన్నారు. ఎందుకనంటే...,ఆర్అండ్‌బి పరిధిలో జరిగే పనులకు, గ్రామ పంచాయతీ నిధులనుంచి ఎలా బిల్లులు చెల్లిస్తామని అబ్జెక్ట్ చేశారని, అందుకనే సర్పంచ్-ఉపసర్పంచ్ ల పోర్షన్ ఎమౌంట్ ఆగిపోయిందన్నారు. ఐతే ఈ సందర్భంగా ఆయనను పత్రికలవారు ఒక ప్రశ్న వేశారు. మరి జెసిబిలకు చెల్లించిన రూ.6లక్షలు కూడా ఆర్అండ్‌బి పరిధిలోనిదే కదా, మరి దానికి ఈ నియమం వర్తించదా ? ఆ పేమెంట్‌కూడా అక్రమమే కదా అన్న ప్రశ్నకు ఈఓ సమాధానం చెప్పలేక నీళ్ళు నమిలారు. అదీకాక...,ఆర్అండ్‌బి ప్రిమిసెస్‌లో రూ.10లక్షల ఖర్చుకి అసలు గ్రామ పంచాయతీ తీర్మానం ఎలా చేసింది ? దానిపై ఈఓ ఎలా సంతకం చేశారనేది కూడా న్యాయసమీక్షకు దారితీయవచ్చు. సరిగ్గా ఇదే పాయింట్‌మీద ఉపసర్పంచ్ కేదార్‌నాథ్ హైకోర్టును ఆశ్రయించబోతున్నారు. తమకు చెల్లించాల్సిన బిల్లుని అదే కారణంచేత ఆపినప్పుడు, జెసిబిలకు ఇచ్చిన డబ్బుని కూడా రికవరీ చేయాల్సివస్తుందని కూడా కేదార్ చెప్పడం చూస్తుంటే ఇది భయంకర తుఫానుగా మారే పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రతీ విషయంలో తాను నిబంధనలకు లోబడి నడుచుకోవడంవల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని, మహా అయితే బదిలీచేస్తారేమో, తాను సిద్దంగానే ఉన్నానని, వత్తిడులకు లొంగేమనిషిని మాత్రం కాదని హరికృష్ణ తేల్చి చెప్పారు. చూద్దాం..ఈ వాయుగుండం ఏ తీరాన్ని తాకుతుందో..

## బీజేపీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. ఖమ్మం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి విజయ్ రాఘవన్ మాట్లాడుతూ.... దేశంలో ధరల పెరుగుదల అధికంగా ఉందని పట్టణాలతో పోలిసేనత పల్లెలపై దీని ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. కేంద్రం మరీంతగా పన్నుల భారం మోపుతుందన్నారు. పార్లమెంటరీ, ప్రజాస్వామ్య విలువలను నాశనం చేస్తుందని ధ్వజమెత్తారు. విచ్చలవిడిగా డబ్బులు వినియోగించి ఎన్నికల్లో గెలవడమే కాకుండా ఎమ్మెల్యేలను, ఎంపీలను కొనుగోలు చేస్తూ ప్రభుత్వాలను కూలదోస్తుందన్నారు. మైనార్టీ దళితులపై వివక్ష అధికం అవుతుందని అర్బన్ మావోయిజం పుంజుకోంటుందని ఆరోపించారు. విద్య, ఆరోగ్యం, ప్రజా పంపిణీ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం పోరాడి సాధించుకున్న ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం యత్నిస్తోందన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ ఘర్షణల కారణంగా రాష్ట్రంలో ప్రజాసమస్యలు పక్కదోవ పడుతున్నాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించడాన్ని సీపీఐ (ఎం) ఎక్కడ తప్పు పట్టదని, విచారణ జరగకుండానే దోష ఆరోపణలు చేస్తూ తిట్టిపోసుకోవడమే పనిగా బీజేపీ, టీఆర్ఎస్‌ల తీరుందని ధ్వజమెత్తారు. కేంద్ర నిఘా సంస్థలను ప్రతిపక్షాలపైనే కేంద్రీకరణ చేయడం చూసేనత బీజేపీ తెలంగాణలో ఎలాగైనా పాగా వేయాలనే దుర్బుద్ధిని వెల్లడిస్తుందన్నారు. పార్టీల పిరాయింపుల కోసం ఓ బాద్యుడినే కేటాయించడం హాస్యాస్పదమన్నారు. 1,2 ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో గెలిచినంత మాత్రాన తమే అధికారంలోక వస్తామనుకోవడం బీజేపీ అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. వ్యూదలిజాన్ని పారదోలి సెక్యులరిజాన్ని ప్రతిష్ఠించిన చరిత్ర తెలంగాణ ప్రజానీకనిదని స్పష్టం చేశారు. పోడు సర్వేలో లోపాలున్నాయని 36ఏళ్ళుగ నివాసం, సొంత భూమిని పరిగణలోకి తీసుకోకపోవడం సరికాదన్నారు. గుత్తికోయలను రాష్ట్రం నుండి వెళ్ళాగొట్టాలనడం సర్వేలో వారిని పరిగణలోకి తీసుకోకపోవడం చట్టవిరుద్ధమన్నారు. దళిత బంధుతో పాటు ముస్లీం, బీసీ బంధు వంటి డిమాండ్లు కూడా వినిపిసునతన్న నేపథ్యంలో వంటివి సైతం అమలు చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్ళామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై కోర్టు తీర్పు ఇచ్చినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇటీవల జర్నలిస్టుల సమస్యలపై తమ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఆందోళన నిర్వహించామన్నారు. కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జాతీయ నాయకులు ఎస్ చంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వరగన సభ్యులు బి వెంకట్, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వరగన సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరీక్షలకు ఏర్పాటుచేయాలి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు పరీక్షలను సబ్ సెంటర్లలోనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కంటి వెలుగు పరీక్షల ఏర్పాట్లపై జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్ సెంటర్లలో అవకాశం లేని చోట గ్రామ పంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు వేదికలు, కమిటీ హాలులో కంటి వెలుగు పరీక్షలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప వైద్యాధికారులు ఉమాగౌరి, అంబరీష, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

జిల్లాలో మన ఊరు, మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై హైదరాబాద్ నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి సబిత ఇంద్రారెడ్డి, సెక్రటరీ వాకాటి కరుణ, సంచాలకులు దేవసేన, ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. శశాంక మాట్లాడుతూ మన ఊరు, మన బడి ప్రాథమిక అభివృద్ధి పనుల ప్రగతి జిల్లాలో మొదటి విడతగా కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, శిక్షణా కలెక్టర్ పింకేష్ కుమార్, అధికారులు తనేశ్వర్, సురేష్, రాజేశ్వర్, బుచ్చయ్య, ముఖేష్, పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లను ప్రజలందరూ తాగాలి

## ఎస్ఈ సదాశివకుమార్

కామేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

మండలంలోని పండితాపురం, సాతానిగూడెం, రాజీవ్‌నగర్‌తండా, నారాయణపురం, చుక్కితండా, బాసిత్ నగర్ తదితర గ్రామాల్లో మిషన్ భగీరథ సర్కిల్ ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్ ఈ సదాశివకుమార్, ఇంట్రా ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పుష్పలతలు గురువారం ఆకస్మికంగా పర్యటించి





భగీరథ నీటి సరఫరా, వినియోగం,. ఇంటింటా నల్ల నీరు వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గ్రామస్తులను, ప్రజా ప్రతినిధులను, మహిళలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. నీటి వినియోగం ప్రయోజనాలపైన ఇంటింటా అవగాహన కల్పించి చైతన్యపరిచారు. మిషన్ భగీరథ నీటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మిషన్ భగీరథ నీటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మిషన్ భగీరథ నీటికి, మినరల్ వాటర్‌కి మధ్య తేడాలను తెలియజేసి మినరల్ వాటర్ త్రాగడం వల్ల వచ్చే నష్టాలను, మిషన్ భగీరథ నీటిని త్రాగడం వల్ల వచ్చే లాభాలను సైతం వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారవత్ బాలునాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రామకోటి, మిషన్ భగీరథ, ఇంట్రా వైరా డీఈపీ నవీన్‌కుమార్, మండల ఏఈబి సతీష్‌కుమార్, గ్రిడ్ విభాగం ఏఈ ఎం చిరంజీవి, వర్క్ ఇన్సి పెక్టర్ అంజం రాజు, సింగరేణి మండల ఏఈ నరేంద్రర్, గ్రామాస్తులు బి కృష్ణ, వీరన్న, శంకర్, ఎంబి గ్రిడ్ సిబ్బంది రమేషన, చల్ల లక్ష్మణ్, చల్లా కోటేశ్వరరావు, గోకినేపల్లి నాగరాజు, ఎర్రబోయిన కృష్ణయ్య, కనికరపు వినయ్, పేరసాని సందీప్ తదితరులు



పాల్గొన్నారు. తొలిసారి మండలంలో ఆకస్మిక పర్యటనకు చేసిన ఎస్ ఈ సదాశివకుమార్‌కు గ్రిడ్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ప్రత్యేక ప్రార్థనలో భారీగా పాల్గొన్న క్రైస్తవ సోదరులు

కామేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

కామేపల్లి సెమీ క్రిస్మస్ వేడుకలను కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ ఎన్నమాల శ్యాంసుదర్ ఆధ్వర్యంలో క్రైస్తవ పోదరులు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని ఆనందోత్సవంతో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ గీతాల ఆలాపనతో పండుగ వాతావరణం సంతరించుకుంది. సెమీ క్రిస్మస్ వేడుకల ప్రాధాన్యతను పాస్టర్ శ్యాంసుందర్ వివరించి జీసస్ సందేశాన్ని చాటి చెప్పారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు సందేశానికి అనుగుణంగా క్రైస్తవ సోదరులు నడుచుకోవాలని, సత్‌ప్రవర్తనతో మెలగాలని కోరారు. ప్రార్థన జీవితం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు రామల్ల రామ్మూర్తి, సాతునూరి దావీదు, మంచాల గాంధీ, మంద రామకృష్ణ, స్టెఫిన్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందుల వాడకంపై రైతుల అవగాహన అలవర్చుకోవాలి



కామేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

పురుగుమందుల వాడకంపై రైతులు అవగాహన అలవచ్చుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కోరారు. నాణ్యమైన మందులను వాడి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించి ఆర్థికంగా బలోపేతమై ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురంలో గురువారం జరిగిన రైతుల అవగహన సదస్సు ముఖ్య అతిథిగా పాల్గొని మల్లిబాబు యాదవ్ ప్రసంగించారు. కోర్టేవా కంపెనీ ప్రతినిధులు మల్లిబాబు యాదవ్‌ను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... కోర్టేవా కంపెనీ వారి డెలిగేట్ పురుగుల మందును తాను పంటలపై పిచ్చికారి చేశానని, దీనివలన పచ్చపురుగు లద్దే పురుగు తామర పురుగు, తెల్లదోమ, పచ్చదోమ నివారించబడ్డాయని, దీనివలన మొక్కలకు పోషణ వ్యవస్థ సరిగా ఉంటుందని, ఏ వాతావరణ సమయంలో అయినా ఏ దశలోనైనా ఈ మందును వాడవచ్చని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ రీజనల్ మేనేజర్ పరమేశ్వర్, మార్కెటింగ్ మేనేజర్ పవన్, సేల్స్ మేనేజర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రసదు, రజనీకాంత్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

కామేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం గురువారం జరిగింది. నేలకొండపల్లి మండల వాస్తవ్యురాలు 2వ కాన్పు కొరకు పండితాపురం గ్రామం రాగా పురిటి నొప్పులు రావడంతో ఏఎన్ఎం, ఆశా గర్భిణీ స్త్రీని 108 వాహనం ద్వారా కామేపల్లి పీహెచ్‌సీకి తీసుకుని రాగా మగబిడ్డకు జన్మనించింది. బిడ్డకు టీకాలు ఇచ్చి తల్లికి కేసీఆర్ కిట్ అందజేయడం జరిగిందని డా॥ రచ్చ శ్రావణ్‌కుమార్, వి స్రవంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుపై నుంచి వాగులోకి బోల్తా కొట్టిన లారీ

కామేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :



ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి తాళ్ళగూడెం పొలాల వదనద కల్వర్టు మీద నుంచి వగులో లారీ బోల్తా కొట్టింది. దీంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ఖమ్మం నుంచి ఇల్లందు వెలుతున్న లారీ గురువారం తెల్లవారురుఝామున అదుపుతప్పి కల్వర్టు సైడ్‌ను ఢీకొని వాగులో పడింది. వగులో పెద్దగా నీళ్ళు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకొని డ్రైవర్లు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

కామేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను శుక్రవారం ఎంపీపీ బానోతు సునీత అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా గురువారం తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శఖల పనితీరును నివేదికలను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్, సర్పంచులు, ఎంపీటీసీలు సకలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## అదృశ్యమైన సర్పంచ్ భర్త మృతి



పెనుబల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త

అదృశ్యమైన వియం. బంజర్ సర్పంచ్ భర్త చందానాయక్ ప్రమాదవశాత్తు మృతిచెందారు. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామపంచాయితికి చెందిన సర్పంచ్ భూక్య పంతులి భర్త చందానాయక్ గత రెండు రోజుల క్రితం షిరిడి ప్రయాణంలో ఉండగా తప్పిపోయినట్లు సమాచారం తెలిసింది. పెనుబల్లి మండలం నుంచి సుమారు 300 మంది భక్తులు షిరిడి వెళ్ళేందుకు ఈ నెల 5వ తేదీన రైలు టిక్కెట్లు బుక్ చేసుకుని ప్రయాణిస్తున్న నేపథ్యంలో బుధవారం సర్పంచ్ భర్త చందానాయక్ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు గుర్తించి, వెతుకులాట ప్రారంభించగా గురువారం లాతూర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని తెలియడంతో కుటుంబ సభ్యులు చందానాయక్ (75) మృతదేహంగా గుర్తించారు.

**ఎమ్మెల్యే సండ్ర ఫోన్‌లో పరామర్శ..**

చందానాయక్ మృతివార్త తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సర్పంచ్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చందానాయక్ తప్పిపోయాడనే విషయం తెలిసిన రోజు నుండి ఎమ్మెల్యే సండ్ర చందానాయక్ కుమారుడితో నిత్యం ఫోన్‌లో సంప్రదిస్తూ కావాల్సిన సహాయ సహకారాలను అందించారు.

## రూ.1.20 లక్షల మద్యం పట్టివేత



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలో ఆబ్కారీశాఖకు చెందిన హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. మూడు బృందాలుగా ఏర్పడిన ఆబ్కారీ అధికారులు పట్టణంలో తనిఖీలు చేస్తుండగా, జగదాంబ సెంటర్లో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని అంచనా. ఈ విషయాన్ని ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ అంగీకరించారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టరు క్రింద పడి బాలుడు మృతి

అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 08, ప్రభాతవార్త

ధాన్యంలోడుతో అతివేగంగా వస్తున్న వస్తున్న ట్రాక్టరు క్రిందపడి



బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం మాందాసు శశి ప్రణయ్ (4) అడుకుంటూ రోడ్డుపైకి వచ్చాడని, ధాన్యంలోడుతో ట్రాక్టరు నడుపుతున్న డ్రైవర్‌గమనించకుండా ట్రాక్టరును వేగంగా నడపటంతో ట్రాక్టరు క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలియజేశారు.కళ్ళముందే కన్నబిడ్డ మృతి చెందటంతో తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. సమాచారంఅందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# ఐదవ ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

సారపాక ప్రభాతవార్త:

డిసెంబర్ 29న ఇంటలేక్చ్యువల్ ఫోరంఫర్ మాదిగాస్ ఇంటర్ నేషనల్ ఆధ్వర్యంలో జరుగు ఐదవ ప్రపంచ మాదిగా దినోత్సవాన్ని జయప్రదం చెయ్యాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్ద పిచ్చయ్య పిలుపునిచ్చారు. బూర్గంపహాడ్ మండలం సారపాకలో నిర్వహించిన సమావేశంలో ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ.. 2018 నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 29న ప్రపంచ మాదిగ దినోవత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మొదటిది, రెండవది విజయవాడ కేంద్రంగా ప్రపంచ మాదిగ దినోత్సవం వేడుకలు జరపడం జరిగిందని మూడవది కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో, నాలుగోది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజమండ్రిలో జరిగిందని, అందులో భాగంగా ఐదవ ప్రపంచ మాదిగ దినోత్సవం పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలలో నిర్వహించాలని భావించి, పోలవరం నియోజకవర్గం కుక్కునూరు మండలం గణపవరం గ్రామంలో నిర్వహించాలని భావించి, ఇంటలెక్చ్యువల్ ఫోరంఫర్ మాదిగాస్ ఇంటర్ నేషనల్ ప్రతినిధులతో చర్చించి నిర్ణయించామని అన్నారు. గత అక్టోబర్ నెలలో ఇంటలెక్చువల్ ఫోరంఫర్ మాదిగ ఇంటర్నేషల్ ప్రతినిధుల టీం పోలవరం ముంపు గ్రామాలలో పర్యటించారని, పోలవరం ముంపు గ్రామాలలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఈ టీం అధ్యయనం చేశారని, ఈ ఏజెన్సీ ప్రాంతంలో మాదిగ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రపంచానికి తెలియజేయడం కోసమే ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించారని తెలిపారు. ఈ ఐదవ ప్రపంచ మాదిగ దినోత్సవానికి మాదిగ మేధావులు, మాదిగ విద్యావంతులు, మాదిగ విద్యార్థులు, మాదిగ ప్రజాప్రతినిధులు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొలికపోగు ధర్మరాజు, ఆవుల చిన్ని, కుక్కునూరు, వెలేరుపాడు మండలాల ఇన్చార్జి గాదిద రవిబాబు, గిద్ద కోండయ్య, కేశవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి -సీఐటీయూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ దుమ్ముగూడెం మండలం కన్వీనర్ కొర్సా చిలకమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ .. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతినెల మొదటివారంలోనే జీతాలు చెల్లించాలని, అలాగే నిత్యావసర సరుకుల బిల్లులు కూడా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన వేతన జీవోను విడుదల చేయాలని మెనో చార్జీలు పెంచి ప్రతి విద్యార్థికి రూ.15లు ఇవ్వాలని, కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేలు కార్మికులకు అందించాలని, ప్రభుత్వ భీమా, ఈఎస్ఐ, పిఎఫ్ తదితర సౌకర్యాలను కార్మికులకు అందించేలా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కే.కనకమ్మ, ఎం.నర్సమ్మ, కే.నర్సమ్మ, జి.చెల్లమ్మ, ఎం.సమ్మక్క, ముత్యాలమ్మ, చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

## తూరుబాక గ్రామపంచాయతీలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### -సీపీయం పార్టీ ఆధ్వర్యంలో తూరుబాకలో ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీలో ఉన్న పలు స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీయం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. పంచాయతీ పరిధిలో నత్తనడకన నడుస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, తూరుబాక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మించాలని సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని, పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌లను, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందించాలని, పంచాయతీ పరిధిలో ఉన్న దళితులందరికి దళిత బందు పథకం అందేలా చూడాలని, దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి, స్థానిక సర్పంచ్‌కు అందించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ, శాఖ కార్యదర్శి కుమ్మరికుంట్ల సాంబశివరావు, బొల్లి సాయిబాబు, వార్డుమెంబర్లు, ప్రవీల, వెంకటరమణ, వి.ముత్యాలరావు, గంపా నాగిరెడ్డి, జాని, రాజు పాల్గొన్నారు.




## గిరిజనేతర కబ్జాలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ఏరియాలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల కబ్జాలో ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీన పరుచుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోందె మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఎస్‌పీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం డిప్యూటీ తహసిల్దార్‌కు గురువారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మండలంలోని అనేక గ్రామపంచాయతీలలో ప్రభుత్వ భూమి గిరిజనేతరుల కబ్జాలో ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోరం రామకృష్ణ, రాంమూర్తి, వర్సా ప్రశాంత్, సర్వేశ్వరరావు, బాలరాజు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి -ఏఎస్‌పి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలంలోని గొట్టాల్ భవన్‌లో భద్రాద్రి జిల్లా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు వి.సి దొర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ సమన్వయ కర్త మడివి నెహ్రూ పాల్గొని మాట్లాడుతూ.. ఏజెన్సీలో చట్టాలు హక్కులు నిలువునా కాలరాస్తున్న పాలకులు విచ్చల విడిగా గిరిజనేతర వలసలు పెరిగి స్థానిక ఆదివాసీల బ్రతుకుల మీద సవారి చేస్తున్నారని, లంబాడీలు ఎస్‌టీలు కాదు అని ఏళ్ల తరబడి ఆధారాలతో పోరాటం చేసిన ఏ పాలకుడు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ప్రజలకు విద్య ఉపాధి అన్ని దూరం అవుతున్నాయని, రానున్న రోజుల్లో మిలిటెంట్ పోరాటం చేయకపోతే ఏజెన్సీలో ఆదివాసీలు బ్రతకడం కష్టంగా మారుతుంది అని హెచ్చరించారు. అధికారులు త్వరతిగతిన నిర్ణయాలు చేసి వలస గిరిజనేతరులు నివాస హక్కులు తొలగించాలి అని డిమాండ్ చేశారు. అన్ని మండల అద్యక్షులు, కార్యదర్శులు, జిల్లా నాయకులు బట్టు కనకరాజు, దుర్గరెడ్డి, పునెం రమణబాబు, గొగ్గేల రాజేష్, పాయం రాజేష్ పాల్గొన్నారు.

## గుజరాత్‌లో బిజేపీ గెలుపు పట్ల స్థానిక బిజేపీ శ్రేణులు హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ గుజరాత్ సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా స్థానిక బిజేపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతాపార్టీకి, నరేంద్ర మోడీ నాయకత్వానికి ప్రజలు వెంట ఉంటూ పార్టీని ఆచరించడం చాలా సంతోషకరమని, రానున్న సాధారణ ఎన్నికల్లో కూడా తెలంగాణ వైపు కూడా భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టే విధంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేసి భారతీయ జనతా పార్టీని ఆశ్వీరదించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి భద్రాచలం సీనియర్ నాయకులు, జిల్లా సెక్రెటరీ నిడదవోలు నాగబాబు, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రెటరీ పిసి కేశవ్ భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వరరావు, భద్రాచలం మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రె మత్తు జయరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఉపేంద్ర, సీనియర్ నాయకులు సూర సుదర్శన్, రామకృష్ణరాజు, ఎస్ఎల్ఎన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెడ్ షీట్లు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు భద్రాచలంకు చెందిన కొదుమూరు పుల్లయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు కొదుమూరు సత్యానందం స్థానిక సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి ఆహ్వానం మేరకు బుధవారం బెడ్ షీట్లును వసతి గృహంలోని బాలికలందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు బెడ్ షీట్లు అందించడం అనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తెరాస మండల నాయకులు బొల్లు రవి, కోడుమూరు శ్రీకాంత్, వసతి గృహం వార్డెన్ స్వప్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కడారి రాజు మృతి బాధాకరం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 08**

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో కడారి రాజు28 బుధవారం రోజున ఎప్పటిలాగేనే టిప్పర్ డ్రైవర్‌గా పని ముగించుకొని వడ్డేపల్లి లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో టిప్పర్ పంచారైనా విషయాన్ని తెలుసుకున్న రాజు కోమటిపల్లిలో ఫంక్షర్ కాగా రిపేర్ చేస్తున్న సమయంలో ఒక్కసారి ప్రమాదవ శాత్తు కింద పడిపోగా 108 సహకారముతో ఎంజీఎం కు తరలించాగా అప్పటికే మృతి చెందిన విషయాన్ని డాక్టర్లు నిర్ధారించారు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రాణ స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మేకల స్వప్న తంగడ నగేష్ ఎ రజిని వెంకన్న ఎండి కమ్రుద్దీన్ సానుభూతి తెలిపారు.

## బీజేపీ విజయోత్సవ సంబురాలు

**పాలకుర్తి, డిసెంబరు8 ప్రభాతవార్త :**

గుజరాత్‌లో బీజేపీ పార్టీ విజయం సాధించడంతో గురువారం



మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ గుజరాత్‌లో ఏడవ సారి బీజేపీ పార్టీకి అధికారం కట్టబెట్టడం చూస్తుంటే భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉండే రాష్ట్రాలలో అభివృద్ధి చేయడంను ప్రజలు నమ్ముతున్నారని అదే నమ్మకంతో తెలంగాణలో కూడా వచ్చే ఎన్నికలలో అధికారం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు రవికుమార్, నిరంజన్, రామారావు, వెంకన్న, మహేందర్, మహేష్, దుంపల సంపత్, పెనుగొండ సోమేష్, అశోక్, రానాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ ప్రజల గుండెలలో నరేంద్రమోడీ

**బచ్చన్నపేట, డిసెంబరు8 ప్రభాతవార్త :**

గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి ఎన్నికల్లో ప్రజలు వరుసగా ఏడవసారి కూడా నరేంద్రమోడీ అధికారాన్నే కోరుకున్నారు. ఈ విజయం గుజరాత్ ప్రజలందరికి కాదు యావత్ దేశం మొత్తం బీజేపీవైపు అడుగులు వేస్తుంది. ప్రజలు నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి లక్ష్యంగా అధికారాన్ని కోరుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతిని ప్రజలు వరుసగా ప్రతీ ఒక్క రాష్ట్రంలో బీజేపీకి సపోర్టుగా నిలబడుతున్నారు. అలాగే తెలంగాణలో ప్రజలు కమలంవైపు అడుగులు వేస్తున్నారని వచ్చేది డబల్ ఇంజన్



సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, నగేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌రెడ్డి మృతిపట్ల ఎమ్మెల్యే నివాళులు

**జఫర్‌గడ్, డిసెంబరు8 ప్రభాతవార్త :**

మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన మూలగుండ్ల ఉప్పల్‌రెడ్డి గుండెపోటుతో మృతిచెందడంతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, సర్పంచ్ కుమార్, జక్కుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# సీజేఐటీలో మధురజ్ఞాపకాల చిత్రీకరణ..!

### -సిల్వర్‌జూబ్లీ వేడుకలలో పూర్వవిద్యార్థిని సహకారంతో

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడుతూ కళాశాలను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతున్నారని క్రీస్తుజ్యోతి కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో గడిచిన రెండు దినాలలో ఆ కళాశాల మొదటి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని బిందు సహకారంతో కళాశాల యొక్క వైభవం, మధుర జ్ఞాపకాలను గురించి గురువారం చిత్రీకరణ నిర్వహించారు. కళాశాలను చిత్రీకరించడంలో విద్యార్థినికి "ఢీ" డ్యాన్స్ ఐకాన్ ఫేమ్ యశ్వంత్ మాస్టర్, డ్యాన్సర్ మాన్సి సహకరించారు. ఈసందర్భంగా కళాశాల, క్రీడా ప్రాంగాణం మొదలు లైబ్రరీ, ల్యాబ్‌లు, తరగతి గదులను కెమెరాలో బంధించారు. అనంతరం కళాశాల విద్యార్థిని బిందు మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో మెకానికల్ విభాగానికి చెందిన మొదటి బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థినని, తన బ్యాచ్‌మెంట్స్‌కు ఈ వీడియోను బహుమతిగా అందించాలని ఆశించినట్లు తెలిపారు. తాను ఈ కళాశాల మొదటి పూర్వ విద్యార్థి కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే తాను ఈ కళాశాలతో పెనవేసుకున్న జ్ఞాపకాలను మరువలేనని, మధురమైనవని తెలియచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడుతూ కళాశాలను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. రెండు మల్టీనేషనల్ కంపెనీలకు అధినేతగా రాణిస్తున్న బిందును ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత విద్యార్థులకు బిందు ఆదర్శంగా నిలిచినందుకు సంతోష్యాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఫ్యాకల్టీ రామారావు, డాక్టర్ యాకూబ్, ప్రణయ్, సంతోష్‌కుమారి, స్వప్న, కరుణాకర్, సరిత నిర్వహణలో సహాయపడగా శ్రీనాథ్, ఉదయ్‌సాయి, శివ, విద్యార్థులు డ్యాన్స్ మాస్టర్‌లకు తోడ్పాటును అందించారు.



## గుజరాత్‌లో విజయంపట్ల బీజేపీ విజయోత్సవ ర్యాలీ

**జనగామ టౌన్, డిసెంబరు8 ప్రభాతవార్త :**

గుజరాత్‌లో ఏడోసారి బీజేపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా గురువారం విజయోత్సవ ర్యాలీని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి మఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ విజయోత్సవ ర్యాలీ జనగామ చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ వరకు నిర్వహించడం జరిగింది. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ గుజరాత్‌లో అనూహ్యామైన విజయం బీజేపీ చేజిక్కించుకుందని, వరుసగా ఏడుసార్లు బీజేపీ జెండా ఎగురవేయడం జరిగిందని, ఇది చారిత్రాత్మక విజయం అన్నారు. 2023లో జరిగే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తామని దీనికి గుజరాత్ ఎన్నిక నాంది అని ఇదే సరైన సమయం అని భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు కంకణబద్ధులై క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడరమేష్, శివరాజ్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ, మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త, గిరిజన మోర్చ నాయకులు దేవర ఎల్లయ్య, ఓబీసీ మోర్చజిల్ల అధ్యక్షులు గుజ్జుల నారాయణ, యువమోర్చ నాయకులు మహిపాల్, గిరిజన మోర్చ నాయకులు రామ్‌కోటినాయక్, పెద్దోజు జగదీష్, సంపత్, సందీప్, మహేష్, చంద్రం, కాసుల శ్రీను పాల్గొన్నారు.



## ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై తక్షణమే స్పందించాలి

### -సమ్మె సైరస్ మోగడం ఖాయం

### -జిల్లా జేఏసీ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు8 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై తక్షణమే స్పందించకుంటే మరోమారు సమ్మె సైరన్ మోగించడం ఖాయమి జనగామ జిల్లా వీఆర్‌ఏల జేఏసీ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ తెలిపారు. గురువారం జయరాజ్ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం గతంలో 80రోజులు రాష్ట్రంలోని 23వేల మంది వీఆర్‌ఏలు సమ్మెచేయడం జరిగిందన్నారు. ఆ సమ్మెకాలంలో ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానించి మంత్రి కేటీఆర్ అలాగే సీఎస్‌తో మూడు దఫాలుగా చర్చలు జరిపినా ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. చర్చల్లో భాగంగా మునుగోడు ఎన్నికలు జరిగిన తరువాత తమ సమస్యలు తీర్చుతామని చెప్పడమే కాకుండా సమ్మె సమయంలోని జీతాలు కూడా ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ జీతాలు ఇవ్వకపోగా ప్రతీ పనిలో వాడుకుంటున్నారని బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీ మేరకు పేస్కేల్ జీవో విడుదల చేయాలన్నారు. ఉద్యోగ భద్రతతోపాటు అర్హులైన వారికి పధోన్నతులు ఇవ్వాలని అలాగే 55సంవత్సరాలు దాటిన వీఆర్‌ఏ వారసుకులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలోపు తమ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ప్రకటించడానికి వెనుకంజ వేయబోమని జయరాజ్ హెచ్చరించారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

**రఘునాథపల్లి, డిసెంబరు8 ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాలలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీయాలని, ఆక్రమించుకున్న సదరు వ్యక్తులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్‌చేశారు. గురువారం వారి బృందం మండలకేంద్రంతోపాటు అశ్వరావుపల్లి గ్రామంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను, భూమిలేని దళిత నిరుపేదలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కొద్దిమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, ఇవన్నీ గ్రమాల్లోని పేదలకు చెందాల్సినటువంటి భూములేనని అన్నారు. ప్రభుత్వం దళితులకు మూడుఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి ఏళ్లుగడిచిన తరువాత భూములు లేవని చేతులెత్తేయడం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నిలబడి పరిశీలిస్తే ఇప్పటికి వందల ఎకరాల భూమి ఉంటుందని, వాటిని వెలికితీయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరితోపాటు రాజకీయ ఒత్తిడులు కూడా కారణం అవుతున్నాయన్నారు. మేకలగట్టు గ్రామంలో అన్యాక్రాంతమైన, దౌర్జన్యంగా లాక్కున్న భూదాన యజ్ఞ భూములను వెలికి తీసినందుకు మండల రెవెన్యూ అధికారులకు ఈసందర్భంగా అభినందనలు తెలియచేశారు. అలాగే అక్కడ వెలికి తీసిన మొత్తం భూములను ఆగ్రామ దళితులకే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కొలిపాక చంద్రయ్య, యాదగిరి, బుచ్చయ్య, రామచంద్రం, వెంకటమల్లు, ఐలోని లచ్చవ్వ, యాదవ, కోమలత, ఉపేందర్, రాజు,రమేష్, పాల్గొన్నారు.






## కోలిండియా యాజమాన్యం మొండి వైఖరిని ఖండించండి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*




కోలిండియా యాజమాన్యం, బొగ్గుగని కార్మికుల పట్ల మొండి వైఖరిని ఖండించాలని సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల జేఏసీ సమావేశం రాష్ట్ర నాయకులు కందగట్ల సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ... కలకత్తాలో జరిగిన బొగ్గుగని కార్మికుల 11వ వేజ్‌బోర్డు 7వ సమావేశంలో కోలిండియా యాజమాన్యం ఎలాంటి పరిష్కారం చేయనందున జాతీయ కార్మిక సంఘాలు ఈ సమావేశాన్ని బహిష్కరించామని అన్నారు. ఆంజనేయులు, భూక్యా కిషన్, అలీముద్దీన్, జూపాక రాజేష్‌లు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన మాలమహానాడు నాయకులు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.రఘుని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సత్కరించారు. భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందించారు. చెత్తరహిత కొత్తగూడెంగా మీ హయాంలో అభివృద్ధి చెందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్, బుస్సి, గందం సతీష్, వెంకటేశ్వర్లు, మహేష్, లారెన్స్, అశోక్, భూపతి పాల్గొన్నారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ హవాపై ఎడవల్లి హర్షం

*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగించడంపై టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందని అన్నారు. ప్రజల్లోల స్టేట్‌లలో మార్పు కోరుకుంటున్నారని, ప్రజలు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అందరికీ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, ప్రజలు నమ్ముతు న్నారని అన్నారు.



# చంద్రుగొండ పీహెచ్‌సీలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం

*చంద్రుగొండ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*



మండలంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాన్ని ఈ నెల 6 నుంచి 22వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ డీపీఎంవో వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కుష్టు వ్యాధిగ్రస్తుల్ని గుర్తించడం జరుగుతుందని, ఇందులో మొత్తం 35ట ఈములు పాల్గొంటాయన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు లెప్రసీ సర్వే ఉంటుందని, ప్రతీ రోజు 20 ఇళ్ల చొప్పున సర్వే చేయాలని సూచించారు. శరీరంపై పాలిపోయిన ఎర్రరంగు మచ్చలు, స్పర్శలేని మచ్చలు, ముఖం పైన నూనె రాసినట్లుగా మెరుస్తూ ఉండటం, అరికాళ్లు, అరచేతులలో తిమ్మిర్లు రావడం, కనుబొమ్మలపైన వెంట్రుకలు రాలిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్‌ప్రసాద్,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి పింఛన్ ఇప్పించిన జలగం

*సుజాతనగర్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*



అన్ని అర్హతలు ఉన్నా ఆసరా పెన్షన్ ఆమె పేరు మీద మంజూరైనా కానీ లిస్టులో మాత్రం ఆమె మరణించినట్లు రావడంతో వచ్చే పింఛన్ కూడా ఆగిపోయింది. దీంతో ఏ ఆసరా లేని దివ్యాంగురాలైన వృద్ధ మహిళకు అండగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు నిలిచారు. మండలంలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన సీతమ్మను సర్పంచ్ మండె నాగ రాజేశ్వరితో కలిసి ఇటీవల మాజీ ఎమ్మెల్యేను కలిసి తన గోడును వెలిబుచ్చారు. అన్ని పరిశీలించిన ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆమెకు పింఛన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన రెండు రోజుల్లో పింఛన్ మంజూరు చేయించారు. ఇందులో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే జలగం ఫోన్‌లో సదరు మహిళకు ఫోన్ చేసి పింఛన్ మంజూరు చేయించినట్లు తెలిపారు. దీంతో ఆమె హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## కేటీపీఎస్‌లో మాక్‌డ్రిల్

*పాల్వంచ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని కేటీపీఎస్ 6వ దశలో క్లోరినేషన్ ప్లాంట్‌లో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో కేటీపీఎస్ 5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు పాల్గొన్నారు. అత్యంత ప్రమాదకరమైన క్లోరిన్ గ్యాస్‌ను వివిధ అవసరాల కోసం వినియోగించే సమయంలో ప్రమాదాలు ఏ విధంగా జరుగుతాయో వాటిని ఎలా నివారించాలో ఇంచార్జి సేఫ్టీ డీఈ నాగయ్య, చీఫ్ కెమిస్ట్ గీతా విజయలక్ష్మి, సీనియర్ కెమిస్ట్ వెంకటేష్‌లు కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, కృష్ణ, ధర్మారావు, మోక్షవీర్, రాంబాబులు పాల్గొన్నారు.



## రాధాకృష్ణ దేవాలయంలో అయ్యప్పల మహాపడిపూజ

*పాల్వంచ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*



పాల్వంచ కేటీపీఎస్ కాలనీలోని శ్రీరాధాకృష్ణ దేవాలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి మహాపడిపూజను నిర్వహించారు. ప్రధాన పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మేడిద సంతోష్ గౌడ్, చెరకు అశోక్, బాలాజీ, రెడ్డిమళ్ల మణికంఠ, రతన్ పాల్గొన్నారు.

# అయ్యప్పల ఇరుముడిలో పాల్గొన్న ఎడవల్లి

*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ అయ్యప్ప ఆలయం కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ, వారి బృందం ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ముందుగా ఆ మణికంఠ అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. 41 రోజులు కఠోర దీక్షతో పూజలు నిర్వహించి శబరికి బయల్దేరిన స్వాములకు ఆ అయ్యప్ప దయ , కృప వల్ల వారి రాకపోకల్లో నీవు తోడు ఉండి మీ దర్శన భాగ్యం లభించాలని అందరూ కూడా ప్రయాణంలో ఆ మణికంఠ నామం, భజనాలతో స్మరించుకుంటూ వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చారీ, చావా వీరయ్య చౌదరి, బద్ది కిషోర్, కాల్వ



భాస్కర్, మేడిద సంతోష్‌గౌడ్, మిర్యాల కమలాకార్, కనగాల రాంబాబు, పెద్ద రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు, ఆయనలా నరేష్‌లు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామికి ఘనంగా అభిషేకాలు

కొత్తగూడెం, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):

18 మెట్లతో వెలిసి అపర శబరిమలగా పేరుగాంచిన కొత్తగూడెం రైటర్‌బస్తీలోని శ్రీ ధర్మశాస్తా ఆలయంలో గురువారం మండల పూజను ప్రారంభించారు. ఇందులో భాగంగా అయ్యప్పస్వామికి మహాభిషేకం, మాలికాపురుత్తమ్మకు కుంకుమార్చన, అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం, అన్నారభిషేకం తదితర పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి స్వామి తెలిపారు. ఈ మండల పూజా కార్యక్రమాల్లో పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.





## అక్రమంగా చేపట్టిన నియామకాలు రద్దు చేయాలి

కొత్తగూడెం, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):



కాంట్రాక్టు పద్ధతిలో ఇటీవల అక్రమంగా చేపట్టిన నియామకాలు రద్దు చేయాలని, అక్రమ పద్ధతిలో నియామకాలు చేపట్టిన కాంట్రాక్టర్‌పై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం జిల్లా ప్రధాన ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. ఇటీవల కొత్తగా కాంట్రాక్టు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కొంత మంది అధికారులతో కలిసి గతంలో 90 మంది లోపు ఉన్న కార్మికులకు ఇప్పుడు అక్రమ పద్ధతిలో 140 మందికి పైగా నియామకాలు చేపట్టారని, సదరు నియామకాలపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, సాయి, నాగుల రవికుమార్, విజయ, అనీత, సునీత పాల్గొన్నారు.

## బాక్సింగ్ జిల్లా జట్టు ఎంపిక

కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బాక్సింగ్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో ఈ నెల 10, 11 తేదీల్లో జరిగే బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొంటారని చెప్పారు. 47 కేజీల విభాగంలో సాయి రోహిత్, 54 కేజీల విభాగంలో భారత్, 56 కేజీల విభాగంలో పవన్ కల్యాణ్, 59 కేజీల విభాగంలో వరుణ్, 62 కేజీల విభాగంలో ఆకాష్, 65 కేజీల విభాగంలో ధనుంజయ్, 70 కేజీల విభాగంలో భరద్వాజ్, 74 కేజీల విభాగంలో రవీందర్ నాయక్, 80 కేజీల విభాగంలో తిరుపతి రాయుడు, 95 కేజీల విభాగంలో రేవంత్‌లు ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# పాల్వంచ వార్త

## గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ విజయంపై సంబురాలు

జూలూరుపాడు, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):




గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రమైన జూలూరుపాడులో బీజేపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ వరుసగా ఏడోసారి 156 సీట్లలో ఘన విజయం సాధించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నున్న రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, పుల్లారావు, నరేష్‌లు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాందాస్ నాయక్

జూలూరుపాడు, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):



మండలంలోని రాజారావుపేట గ్రామ నివాసి లేళ్ల శ్రీను, మానస దంపతుల కుమార్తెలు రమ్యశ్రీ, అక్షితల వస్త్రాలంకరణ వేడుకలో వైరా టీపీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ ఆశీర్వదించారు. అక్షింతలు వేసి నిండునూరేళ్ల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చెప్పారు. ఆయన వెంట బొడ్డు కృష్ణయ్య, మంద బాబు, తాళ్లూరి అచ్చయ్య, భూక్యా హుస్సేన్, లేళ్ల వెంకటయ్య, వెంకట నారాయణ, బుడిగి రామారావు, బానోత్ బాబు ఉన్నారు.

## కాంగ్రెస్ గెలుపుపట్ల హర్షం

పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):



హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం వచ్చిందని, 2023లో ఖచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## జేవీఆర్‌వోసీ ఉద్యోగులను కలిసిన రజాక్

కొత్తగూడెం, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ ఉద్యోగులతో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. షెడ్లు, మౌలిక సదుపాయాలు, సీహెచ్‌పీ ఉద్యోగుల యాక్టింగ్‌లు, ఇన్సెంటీవ్ విషయంలో ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటాచారితో మాట్లాడారు. వారు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జేఎస్ఆర్ మూర్తి, చెన్నకేశవరావు, గణపనేని శ్రీనివాసరావు, ఉపేంద్రాచారీ, కూనం వెంకటేశ్వర్లు, కంచె శ్రీనివాస్, శ్రీధర్, సందీప్, బానోత్ శ్రీనివాస్, కోటి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):



త్రీ ఇంక్లైన్ ఏరియాకు చెందిన ఎస్‌కే శంషాద్‌బేగం అనే మహిళ బుధవారం ఒక ఆటో లో ఎంజీరోడ్‌లోని రైతు మార్కెట్ దగ్గరకు షాపింగ్ నిమిత్తం వచ్చి ఆటోలో తన హ్యాండ్‌బ్యాగ్ మర్చిపోయింది. అందులో లక్ష రూపాయలు విలువైన బంగారు ఆభరణాలు ఉండిపోయాయి. ఆమె వెంటనే త్రీ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సీసీ కెమెరాలను పరిశీలించి చిట్టిరామవరం గ్రామానికి చెందిన భిక్కులాల్ (అయ్యప్ప మాలధారి) అనే వ్యక్తి ఆటోగా గుర్తించి అతన్ని పిలిపించగా అతడు తన ఆటోను చెక్ చేయగా సీట్ కింద పడిపోయిన పర్సును యధాతధంగా తెచ్చి పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. ఫిర్యాదురాలిని పిలిపించి పోలీసుల సమక్షంలో ఆమెకు పర్సును అప్పగించాడు. అందులో ఉన్న బంగారం, వెండి వస్తువులు యధాతధంగా ఉన్నాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ భిక్కులాల్‌ని త్రీటౌన్ సీఐ అబ్బయ్య అభినందించారు.

# కస్తూర్బా వర్కర్ల జిల్లా మహాసభను జయప్రదం చేయండి

చండ్రుగొండ, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త):




ఈ నెల 18వ తేదీన టేకులపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా నాన్ టీచింగ్ వర్కర్ల జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ మహాసభకు అధిక సంఖ్యలో వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సారంగపాణి పిలుపునిచ్చారు. చండ్రుగొండ కస్తూర్బా స్కూల్‌లో జరిగిన ప్రచారంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ వస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్లే ఉండరాదని ఉందని అని చెప్పిన తెలంగాణ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అందులో భాగంగానే జింగ్ వర్కర్లని పర్మిట్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, ఎదులాపురం గోపాలరావు, మోత్కూరి మల్లికార్జున్‌రావు, కేజీబీవీ వర్కర్స్ సోనీ, లక్ష్మీ, విమల, సరళ, రాధమ్మ, పద్మ, భవాని, కుమారి, కళావతి, కాంతమ్మ, నాగమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ ప్రారంభం




కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ 2022ని జీఎం పర్సనల్ ఏ.ఆనందరావు ప్రారంభించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఐదు రోజుల పాటు ఈ ర్యాలీ జరుగుతుందన్నారు. సింగరేణిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, టీబీజీకేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ఎంఆర్‌జీకే మూర్తి, సీహెచ్ శారద తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏలోని పనికిరాని వాహనాలకు వేలంపాట

భద్రాచలం, ప్రభాతవార్త : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలం నందు పాడైపోయిన, పనికిరాని (స్క్రాప్) వాహనాలను ఈ నెల 16వ తేదీన బహిరంగ వేలం పద్దతిన అమ్మడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1997 సంవత్సరం మోడల్‌కు చెందిన ఏపీ20ఈ1230 అనే నెంబర్ మహేంద్ర జీప్‌కు (డీసిల్) రూ.1,750, 1997 సంవత్సరం మోడల్‌కు చెందిన ఏపీ20ఏ 1231 అనే నెంబర్ గల మహేంద్ర జీప్ (డీసిల్) రూ.2వేలు, ఏపీ20జే2874 అనే నెంబర్ గల వాహనానికి (డీసిల్) రూ.1000, జిప్సీ (మారుతీ)ఏపీ20డీ9 (పెట్రోల్) అనే వాహనానికి రూ.1100, 2015వ సంవత్సరం మోడల్‌కు చెందిన టిఎస్04యుఏ6242 అనే నెంబర్ గల టాటా మ్యాజిక్ ట్రోలీ (డీసిల్) రూ.3,500లు, 2008 మోడల్‌కు చెందిన జాన్‌డీర్ ట్రాక్టర్ (డీసిల్ రూ.3,500, 2001వ సంవత్సరం మోడల్‌కు చెందిన ఎఫ్ఆర్ (డీసిల్) రూ.3వేల ధరావతు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారి పేరున తీసుకుని టెండర్ ఫారంనకు జతపరిచి 16.12.2022 మధ్యాహ్నం 1 గంటల లోపల ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా తెలియజేశారు. భద్రాచలం కార్యాలయంలో అదేరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి వేలంపాట ప్రారంభించబడునని తెలియజేశారు. టెండర్ ఫారం ఒక్కంటికి రూ.200లు చొప్పున చెల్లించాలని, వివరాలకు 6302748692వ 9652695324 అనే నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

# పోలీసు కోచింగ్ విద్యార్థులుక టీషర్ట్‌లు అందజేత

భద్రాచలం, ప్రభాతవార్త :: ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో పోలీసు, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు మెయిన్స్‌కు శిక్షణ తీసుకొంటున్న సుమారు 300 మంది శిక్షణా విద్యార్థులకు ప్రోత్సహంగా ఉండాలని డా.తెల్లం వెంకట్రావు టీషర్ట్‌లు అందించారు. ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. నేటి యువతరం దేశానికి ఆదర్శం కావాలని, ఐటిడిఏ ఏజెన్సీ పిల్లలకు ఉచిత శిక్షణ ఇవ్వడం చాలా ఉన్నతమైనదని, ఐటిడిఏ పీవోకు అభినందనలు తెలిపారు. అలాగే శిక్షణ ఇస్తున్న రమణయ్య పీఎంపీవో, సర్వేస్‌దొర, పిడి. హరి, వసంతం, పీఈటి మహాలక్ష్మి, కృష్ణారావు,



ముత్తలయ్యలను అభినందంఇచారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ నాగరాజురెడ్డి, మోటివేషనల్ స్పీకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త: పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహజంచారు. అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అభిషేకం చేశారు. హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇంజనీరింగ్‌శ వఅధికారులు పెద్దమ్మగుడి ఆవరణలో జరుగుతున్న శివాలయం నిర్మాణ పనులను పరిశీలించారు.



## ఒడిస్సాలో ఎదురుకాల్పులు

### -ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి

చర్ల, ప్రభాతవార్త : ఒడిస్సా రాష్ట్రంలోని కొందమాల్ జిల్లా మటకుప అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. తాడికొల గ్రామ సమీపాన కూంబింగ్ చేస్తున్న బలగాలపై మావోయిస్టులు ఎదురు కాల్పులు జరపగడంతో పాటు గ్రనేడ్లతో దాడి చేశారు. దీంతో బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. స్పెషల్ ఆఫరేషన్ గ్రూప్, మావోయిస్టుల మధ్య జరిగిన ఈ కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతిచెందగా, మరికొందరు తప్పించుకున్నారు. ఈ మేరకు ఐజీ అమితాబ్ ఠాకూర్ వివరాలు వెల్లడించారు. మృతుల్లో ఒకరిని ఏసీఎం ర్యాంక్ కమలగా గుర్తించామని, మరొకరి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.



## ఉపాధ్యాయులను నియమించండి

భద్రాచలం ప్రభాతవార్త:



గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, జిల్లా అఖిల భారత మానవ హక్కుల సంఘం ముత్తవరపు జానకిరామ్, సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ డిడి రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి, గతంలో ఇచ్చిన గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యల మెమోరాండంపై ఏ చర్యలు తీసుకున్నారు అని కోరగా జిల్లాలో చర్లలోని పెద్దముసిలేరు ఆశ్రమ పాఠశాలల్లో ఇంగ్లీషు, ఫిజిక్స్, బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థినిలు విద్యకు దూరం అవుతూ ఉత్తీర్ణత తగ్గుముఖం పట్టాయి అని, తక్షణమే ఉపాధ్యాయులును నియమించాలని కోరగా శుక్రవారం నుండి ఇంగ్లీషు టీచర్‌ని త్వరలో ఫిజిక్స్ టీచర్‌ని కూడా నియమిస్తాం అని తెలిపారు. అలాగే జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలల వివిధ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబావారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి అభిషేకములు, కాగడ హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వి.టి.వి.రమణారావు, కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, బైరెడ్డి సీతారామారావు, కెల్లా వేణుగోపాల్, కెల్లా ప్రకాష్, పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



పాల్వంచ శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షల నిమిత్తం యాదాద్రి పవర్ స్టేషన్ ఏఈ హన్మంతురామ వెలమంచి రూ.10 వేలు, రిటైర్డ్ ఎన్ఎండీసీ ఉద్యోగి సత్యనారాయణ రూ.5 వేలు విలువ చేసే పుస్తకాలను అందించారు. కమిషనర్ చింతా శ్రీకాంత్, గ్రంథ పాలకుడు మధు బాబు, పాఠకులు కనకయ్య, దుర్గాప్రసాద్, పద్మాకర్‌లు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి








ఖమ్మం,డిసెంబర్ 8, ప్రభాతవార్త :
మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశ్శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి కలెక్టర్‌లను ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమం పనుల పురోగతిపై గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టీఎస్ఈడబ్ల్యు, ఐడీసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాఆటి కరుణ, పాఠశల విద్య సంచాలకులు శ్రీదేవసేనలతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మొదటి దశలో చేపట్టిన 9123 పాఠశాలలో 30 లక్షల కంటే అదిక వ్యయం ఉన్న పాఠశాలలో కేవలం 15శాతం మాత్రమే గ్రౌండ్ అయ్యాయని, స్దానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నామినేషన్ పద్దతిలో సదరు పాఠశాల పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో 2మోడల్ పాఠశాలలను ఎంపిక చేసుకున్నామని, డిసెంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర వ్యప్తంగా 1200పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నద్దం చేయాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. మోడల్ పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, 10శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగిస్తూ పచ్చదనం పెంపోందిలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 1200 మోడల్ పాఠశాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాయని, క్షేత్రస్దాయిలో రెడ్కో అదికారులకు అవసరమైన సహకారం అందించి పూరినత చేయాలన్నారు. మన ఊరు మన బడి సంబంధించి ఉపాదఇ హామీ కింద చేపట్టిన పనుల వివరాలు అందిసేనత వెంటనే నిధులు విడుదలవుతాయని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లాలో మొదటి విడతలో 426 పాఠశాలలు ఎంపిక చేసి 423పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేశామన్నారు. మిగిలిన 3పాఠశాలల్లో పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రూ. 58కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు ఆయన అన్నారు. జిల్లాలో 21మండలాలు, 4మున్సిపాల్టీలు ఉన్నట్లు, 60పాఠశాలల్లో 10పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పూర్తి అయినట్లు, 12పాఠశాలలో ప్రగతిలో ఉన్నట్లు డిసెంబర్ కల్లా పూర్తి కానున్నట్లు తెలిపారు. 100పాఠశాలల్లో రీడింగ్ కార్నర్స్, లైబ్రరీల ఏర్పాటుకు గుర్తించినట్లు, పనులు వెంటనే గ్రౌండింగ్ చేస్తున్నట్లు ఆయన అన్నారు. డ్యూయల్ డెస్క్, గ్రీన్ బోర్డులు పాఠవృాలలకు పంపిణీ చేయనున్నట్లు, పాత పర్నీచర్ విషయమై నిబంధనల మేరకు చర్యలు చేపడతామన్నారు. వచ్చే మార్చి కల్లా అన్ని పాఠశాలల్లో పనులు పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, ఇఇలు చంద్రమౌళి, శ్యామ్‌ప్రసాద్, కృష్ణాలాల్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఏఎంవో రవి, వివిధ శాఖల డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సమీకరణ తప్పనిసరిగా చేసుకోవాలి

## ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ గౌతమ్





ఖమ్మం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :
ఆధార్ సమీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్దాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 18సంవత్సరల లోపు ఆధార్ నమోదు, సమీకరణలు 100శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. 5 నుండి 15సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు ఆధార్ కేంద్రాలలో సమీకరణకు ఏలాంటి చార్జీలు ఉండవని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ది పథకాలు, పౌర సేవలను పొందాలనుకునే వారు ఆధార్ సమీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆస్పత్రుల్లోనే చర్యలు చేపడుతున్నట్లు అన్ని ఆస్పత్రులలో ఈ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి 100శాతం పూర్తి కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, యుఐడీఏఐ హైదరాబాద్ ప్రాజెక్టు మేనేజర్ జి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అదికారిణి డా॥ బి మాలతి, జిల్లా సంక్షేమ అదికారిణీ సంధ్యారాణి, పోస్టల్ సూపరింటెండెంట్ బి రవికుమార్, ఏసీపీ ప్రసన్నకుమార్, ఆర్ఎంవో రాజశేఖర్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.




# మహిళలకు రక్షణ కల్పించడమే జిల్లా పోలీస్ ప్రధాన ధ్యేయం

## - జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



లింగ వివక్షత రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని, అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. జిల్లా షీటీం ఆధ్వర్యంలోని పట్టణంలోని ప్రకాశం స్టేడియం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన లింగ వివక్షత రహిత ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొంటున్న లింగ అసమానత సమస్యలపై లింగ వివక్షత రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి భారతదేశాన్ని అగ్రస్థాయిలో నిలబెట్టడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, టూటౌన్ సీఐ రాజు, త్రీ టౌన్ సీఐ అబ్బయ్య, సీడీపీవో కనకదుర్గ, డీసీపీవో హరికుమారి, సఖి కో ఆర్డినేటర్ శుభశ్రీ, దిశ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, మై చాయిస్ ఫౌండేషన్ నిర్వాహకురాలు సింధు, ఇంటర్నేషనల్ తైక్వాండో ప్లేయర్ సింధు తపస్వీ, చైల్డ్‌లైన్ మెంబర్ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

## -రోహిత్‌రాజ్ ఐపిఎస్

భద్రాచలం ప్రభాతవార్త:
గ్రీన్ భద్రాద్రి భద్రాచలం వారి ఆధ్వర్యంలో కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిన ఏఎస్‌పి రోహిత్‌రాజ్ ఐపిఎస్, సిఐ నాగరాజరెడ్డిలు మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాల నుండి నిరంతరం మొక్కలు నాటుతూ పచ్చని భద్రాద్రి సాదనే పరమావధిగా కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి వారి సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి వారి ఇండ్లలో మొక్కలు నాటి సంరక్షించాలనే, గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలు తమవంతు కర్తవ్యంగా నీరు పోసి బ్రతికించుకోవాలని, మానవ మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందని, గ్రీన్ భద్రాద్రి వారితో భద్రాచలంలోని ప్రతి పౌరుడు భాగస్వాములై మొక్కలు పెంచటంలో చేయుతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, కార్యదర్శి నాగభూషణం, గౌరవాధ్యక్షులు భూపతిరావు, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరేళ్ళ నరేష్, బిర్రు సుధాకర్, తంగేటి కృష్ణ, బండారు తిలక్, పూసం రవికుమారి, యూబి రోడ్ వ్యాపారస్తుల అధ్యక్షులు లంకా వెంకటేశ్వరరావు, భరత్‌కుమార్, ఖాదర్ మాస్తాన్, ఆరీఫ్, బబ్లూ, రాకేష్ గుప్తా, శ్యామ్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## సామాన్యులపై అధిక ఇంటిపన్నుల భారం

**-మణుగూరు మాజీ జడ్పీటీసీ దుర్గ, సామాజిక కార్యకర్త రవి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8:
మణుగూరు మున్సిపాలిటీలో పని చేసే ఉద్యోగుల ఇండ్లకేమో ఇంటి పన్నులు తక్కువవేసి సామాన్యులకేమో అధిక ఇంటి పన్నులు భారంమోపారని అని మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. గురువారం వారు మున్సిపాలిటీలో పాదయాత్రంలో భాగంగా బాలాజీనగర్, శ్రీశ్రీనగర్ గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాలని ప్రజలు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి జగదీష్, కోయ్యడ సాంబ, కారం సీతారాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు గురువారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరై స్వాములు నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఏసిఎస్ చైర్మన్ రవిశేఖర్‌వర్మ, స్థానిక సర్పంచ్ కోరం రజిని, అయ్యప్ప స్వాములు, పోలిశెట్టి సత్తిబాబు, కాశిరెడ్డి, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల సకాలంలో ఆసరా పెన్షన్లు పడేలా చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8:



ప్రతి నెల సకాలంలో ఆసరా పెన్షన్లు పడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు మండల దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆధ్వ ర్యంలో గురువారం ఎంపీడీవో కె.వీరబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి నెల 28,30 తారీఖుల్లో పడే పెన్షన్లు ఇంతవరకు పడలేదని, ప్రతి నెల మొదటి వారంలో పడేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ సంఘం సెక్రటరీ సాంబశివరావు, బి. కృష్ణ, స్వర్ణ, రమేష్ పాల్గొన్నారు.

# లారీ ఢీ కొని ఇద్దరు వ్యక్తులు మృతి

పినపాక ప్రభాతవార్త:
మండల పరిధిలోని జానంపేట పంచాయతీ మణుగూరు, ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఏడూళ్ళ బయ్యారం పోలీసులు, డీఎస్పీ రాజగోపాల్ హుటాహుటిన చేరుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామానికి చెందిన వెంకట సాయిరెడ్డి(20), భద్రాచలం పట్టణానికి చెందిన వీరరాజిరెడ్డి(55) కుటుంబ సభ్యులతో కలిసి ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు బంధువుల ఇంటికి శుభ కార్యానికి వెళ్ళి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా జానంపేట పంచాయతీ పరిధిలోని మణుగూరు, ఏటూరు నగరం ప్రధాన రహదారి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల



ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**-సంఘటన స్థలానికి చేరుకుని మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రేగా**

ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు రేగా కాంతారావు సంఘటన స్థలానికి చేరుకొని ఘటన సమద్వరాల స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాస్కులు ధరించి పోలీసుల సహాయంతో మృత దేహాలను స్వయంగా ట్రాక్టర్‌పై ఎక్కించి మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నరేంద్రమోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8:



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అఖండ విజయమే దీనికి తార్కానమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు అన్నారు. ఆయన గురువారం గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో మణుగూరు పట్టణంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ లాంటి పార్టీలు ఉచిత పథకాలను ప్రకటించిన గుజరాతీ ప్రజలు దొంగ హామీలను నమ్మకుండా ఎంతో విజ్ఞతతో బీజేపీకి అఖండ విజయాన్ని సాధించి పెట్టారన్నారు. ఇదేస్ఫూర్తితో రాబోయే తెలంగాణ ఎన్నికల్లో సైతం బీజేపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. గుజరాత్ ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంలో అరాచక నిరంకుశ కేసీఆర్ ప్రభుత్వానికి చెంప పెట్టని అన్నారు. తొలుత పట్టణంలో బీజేపీ కార్యకర్తలు భారీ బాణ సంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని ఆనందంతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, ఇమ్మని నాగేషు, పల్లపు కిషోర్‌బాబు, కొండయ్య, ప్రవీణ్, సాంబశివరావు, వసంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

**ఎస్‌బిఐ డీజీఎం శశిమిత మిశ్రా**

ఖమ్మం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :



ఖమ్మంలోని వీడీయోస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి కలెక్షన్ ఎస్‌బిఐ డీజీఎం శశిమిత మిశ్రా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌బిఐ డీజీఎం శశిమిత మిశ్రా మాట్లాడుతూ... చీరలకు వివిధ రకాల రంగులు వేయడంలో నైపుణ్యం సాధించిన నిమ్మగడద జ్యోర్మయి నేతృత్వంలో ఈ కేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని హంగులతో ఏర్పాటు చేసిన జ్యోతి యునిక్యూ కలెక్షన్స్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు పి దమయంతి, ఖమ్మం నగరానికి చెందిన నిమ్మగ్గ నిర్మల, వాసిరెడ్డి విజయలక్ష్మీ, జె ఉషా, శోభ, భవ్య తదితరులు పాల్గొన్నారు.

## 10 నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8:
ఈనెల 10 పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వ సభ్య సమావేశాన్ని ఉదయం 10;30 గంటలకు మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించనున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సాధిక్‌పాష గురువారం తెలిపారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర కార్య దర్శి కె. కృష్ణవేణి హాజరవుతారని, అన్ని మండలాల్లో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండల స్వర్ణ కారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా బి.సతీష్,టీ.పవన్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8:
మణుగూరు మండల స్వర్ణ కారుల సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బొజ్జ సతీష్‌చారి, ప్రధాన కార్యదర్శిగా తూరుపాటి పవన్, గౌరవ అధ్యక్షులుగా ఎం.కాంతాచారి, గౌరవ సలహాదారులుగా ఉప్పల దీపక్, శివ్వారపు శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులుగా శివ, జాయింట్ సెక్రటరీగా దేవరకొండ సతీష్, ట్రెజరర్‌గా సాయిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అయ్యప్పస్వాముల పడి పూజా కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:



టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర సహాయ అధ్యక్షులు బాణోత్ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఏన్కూరు మండలం గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. పడిపూజ కార్యక్రమం అనంతరం స్వాములకు భిక్ష, అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ఏన్కూర్ సొసైటీ చైర్మన్ శ్రీ శెట్టిపల్లి వెంకటేశ్వర్‌రావు, మార్కెట్‌కమిటీ చైర్మన్ భూక్యా లాలు స్వాములతో కలిసి రాములు నాయక్‌ను శాలువలతో సత్కరించారు.



# మర్కోడు రోడ్డుకు మోక్షమెప్పుడో..!

**- మూడు నియోజకవర్గాలు.. మూడు మండలాలు..- ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిందే**







ఇల్లెందు, ప్రభాతవార్త :

అడుగు దూరం ప్రయాణించడమే కష్టంగా మారింది. ఎందుకంటే అడుగడుగునా గుంతలే కనిపిస్తుండటంతో మూడు మండలాలకు ప్రధాన రహదారిగా పేరున్న ఈ రహదారి పట్టింపు లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే.. మూడు నియోజకవర్గాలు, మూడు మండలాలు అనుసందానంగా ఉన్న రహదారి ఇది. కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి మొదలుకొని, ఇల్లెందు నియోజకవర్గం సంపత్‌నగర్ మీదుగా, పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి-మర్కోడు రహదారి పరిస్థితి. మూడు నియోజకవర్గాల పాలకులు కనికరిస్తేనే ఈ రహదారికి మోక్షం లభించేట్టు కనిపిస్తుంది. అనిశెట్టిపల్లి నుంచి సంపత్‌నగర్, ఆళ్లపల్లి, మర్కోడు వరకు ఈ రహదారి ఉంది. ఇదే రహదారి మీదుగా గుండాల మండలానికి కూడా వెళ్లొచ్చు. అనిశెట్టిపల్లి మొదలుకొని సంపత్‌నగర్ వరకు ఉన్న 12 కిలోమీటర్ల దూరం ద్విచక్ర వాహనంపై వెళ్లడం కూడా కష్టంగా మారింది. గతంలో కిన్నెరసాని వాగు నుంచి ఇసుక రవాణా చేసే లారీలు తిరిగి రహదారి అంతా చిద్రమైంది. ఆ తర్వాత నిరంతరంగా కురిసిన వర్షాలకు మరింత గుంతల మయమైంది. చింతోనిచెలక సమీపంలో వర్షాలకు రహదారి కొట్టుకుపోయి ఇబ్బంది పడటంతో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చొరవ తీసుకొని వెంటనే మరమ్మతులు చేయించారు. అప్పుడు కాస్త ఉపశమనం కలిగినా, మళ్లీ గుంతలమయమై ఎక్కడ ఏ ప్రమాదం జరుగుద్దో అన్న భయం నెలకొంది. ఇక రాత్రి సమయంలో వాహనంపై వెళ్లాలంటే ఎక్కడ దుకాణం పెట్టి ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని చివరకు ప్రయాణాలనే మానేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. కూనారం నుంచి కిన్నెరసాని వరకు ఇల్లెందు నియోజకవర్గం టేకులపల్లి మండలం పరిధి కావడం, కూనారం నుంచి అనిశెట్టిపల్లి వరకు కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం, కిన్నెరసాని నది నుంచి మర్కోడు వరకు పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండల పరిధిలోకి వస్తుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై జిల్లా పాలకులు కాస్త దృష్టి సారించడమే కాకుండా డబుల్ రోడ్డుగా మార్చాలని, ముఖ్యంగా పుణ్యపువాగు వద్ద హైలెవల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలంటే తడి, పొడి చెత్తలు వేరు చేయాలి : హరిప్రియ

**- స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ప్రత్యేక కార్యక్రమం**





ఇల్లెందు, ప్రభాతవార్త :

తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తే పర్యావరణాన్ని కాపడినట్టేనని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్కెట్ యార్డులో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలక సంఘం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడంపై అభినందించారు. రాష్ట్రస్థాయిలోనే కాకుండా, దేశ స్థాయిలో ఇల్లెందు పట్టణానికి గుర్తింపు తెచ్చే విధంగా అందరూ శ్రమించాలన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు పాలకవర్గం శ్రమిస్తుందని, ప్రతి ఒక్కరూ పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. సుస్థిర అభివృద్ధి కోసం చెత్తను వేరు చేయడం చాలా అవసరమని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో కలిసికట్టుగా శ్రమిద్దామని, జాతీయస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటిగా ఇల్లెందును తీర్చిదిద్దుదామని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా తడిచెత్త, పొడి చెత్త వేరు చేసి కంపోస్టు తయారీ గురించి వివరించారు. అనంతరం తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ కోఆర్డినేటర్ రవి, ఇల్లెందు కమీషనర్ అంకుషావలి మాట్లాడుతూ తడిచెత్త, పొడి చెత్త వేరు చేస్తే కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలను మహిళలకు వివరించారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని వృధా చేయొద్దని తెలిపారు. కార్యక్రమంలో 24 వార్డుల కౌన్సిలర్లు, ఇల్లెందు మున్సిపాలిటీ డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, ఆర్ఐ శ్రీనివాస్, జేఏవో శ్రీనివాస్‌రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, మెప్మా అధికారులు యశోద, నాగమణి, అంగన్వాడి సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి గుడి పున: నిర్మాణ పనులు ప్రారంభం





ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలోని రెండో వార్డులో గల పోచమ్మతల్లి గుడి పున: నిర్మాణ పనులు గురువారం ప్రారంభం అయ్యాయి. ప్రారంభ పనులకు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పాల్గొని పూజలు చేశారు. గుడి నిర్మాణం విషయంలో కొంత వివాదం ఏర్పడటంతో ఇల్లెందు సీఐ బానోతు రాజు, తహసిల్దార్ కృష్ణవేణిలు ఇరువర్గాలతో మాట్లాడి వివాదాలు లేకుండా పరిష్కరించారు. ఇరుపక్షాల సమ్మతితో గుడి పున: నిర్మాణ పనులను బొబ్బిలి వంశీయుల సారథ్యంలో చేపట్టారు. గుడి ధర్మకర్తలు బొబ్బిలి అజయ్‌కుమార్, బొబ్బిలి శశికళ, బొబ్బిలి విద్యాసాగర్, బొబ్బిలి ప్రమీల, లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో పూజలు చేశారు. పోచమ్మతల్లి దేవాలయం పున: నిర్మాణ పనులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, రైతుబంధు సమితి సభ్యులు పులిగండ్ల మాధవరావు, తహసిల్దార్ కృష్ణవేణి, సీఐ బానోత్ రాజు, వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, తార, అంకెపాక నవీన్, మాజీ కౌన్సిలర్ బొబ్బిలి అజయ్‌కుమార్, ఎండీ యాకూబ్, సూర్యచంద్రయ్య, చేకూరి ఈశ్వరయ్య, కూతురు రాములు, రత్తారపు మల్లేశ్వరి, సాతర్ల యాదగిరి, అవునురి గణేశురాణి, మేకల శ్యామ్‌మాదిగ పాల్గొన్నారు.

### పాఠశాల ప్రహారి గోడ నిర్మాణాకి శంకుస్థాపన

టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని మొక్కంపాడు పంచాయతీలో పాఠశాల ప్రహారిగోడ నిర్మాణా పనులకు స్థానిక పంచాయతీ సర్పంచ్ బానోత్ విజయవాలు నాయక్ గురువారం శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో మండల ఏఈ , గ్రామ పెద్దలు రవిబాబు, రవి, సురేష్ తదితరులు ఉన్నారు.




### హామాలి, మోటార్ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు వర్తింప చేస్తూ 11వ వేతన ఒప్పందం వెంటనే చేయాలని ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి యం.డి రాసుద్దీన్ డిమాండ్ చేశారు. గురువారం నెల్లూరి నాగేశ్వరావు,బోడ మంచా అద్యక్షతన జరిగిన ఇఫ్టూ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక సమస్యలపై ఇఫ్టూ అనేక పోరాటాలు చేసిందని,హామాలి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసిందనిఅన్నారు. మోడి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్‌లుగా చేసిందని కార్పొరేట్ పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దొచుకునేందుకు మోడి ప్రభుత్వం చట్టాలను మార్చిందని విమర్శించారు. సంస్థలను కాపాడుకునేందుకు అధికారంలోకి వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి పాలకులు ప్రజల ఆస్తులను అమ్మేస్తున్నారని ఆరోపించారు. సుప్రింకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయించాలని, సింగరేణితో పాటు అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఎల్ విశ్వనాథం,తెలంగాణ ట్రైల్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాంసింగ్, మండల కార్యదర్శి బానోత్ ఊక్లా, నెల్లూరి నాగేవ్వరావు, బోడ మంచా, నాగేవ్వరావు, వినోద్, రామస్వామి, శ్రీను, యస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### బాక్స్ లాంగడి జనరల్ సెక్రటరిగా ఆశోక్‌నాయక్



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్స్ లాంగడి జనరల్ సెక్రటరిగా మాలోత్ ఆశోక్‌నాయక్‌ను నియమించినట్లు ఆయన గురువారం తెలిపారు. మహాబుబాబాద్ జిల్లాలోని యన్‌టిఆర్ స్టేడియంలో ఈ నెల 3 నుంచి 5వరకు లాంగడి బాక్స్ రాష్ట్ర 2వ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్ర సెక్రటరి బి. హరికృష్ణ పాల్గొని ఖమ్మం ఉమ్మడి జిల్లా బాక్స్ లాంగడి టోర్నమెర్ జనరల్ సెక్రటరిగా నియమించినట్లు తెలిపారు. తనను నియమించిన రాష్ట్ర సెక్రటరికి కృతజ్ఞతలు తెలిపారు.

### కెవోసిలో నల్లబ్యాడ్జీలతో నిరసన




టేకులపల్లి, ప్రభాతవార్త:

11వ వేజ్ బోర్డు అంక్షలు లేకుండా పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కోయగూడెం ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి యం.డి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందాన్ని అమలు జరగకుండా సమావేశాలను వాయిదాలు వేస్తూ డి.పి పేరుతో ఒక సినియర్ కార్మికుడి వేతనం ఒక జూనియర్ కంటే తక్కువ ఉండాలని ప్రతి పాధించడం హేయమైన చర్యఅన్నారు. ఎవరి వేతనం ఎంత ఉండాలి అనేది వారి వారి పని విధానాల వల్ల ఉంటుందని కానీ అధికారికంటే కార్మికుడి జీతం తక్కువ ఉండాలని నిబంధన రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కార్మికుల వేతన ఒప్పందం జరగకుండా అడ్డుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దేశానికే బొగ్గు గని కార్మికులకు ఆదర్శప్రాయమైన బొగ్గు పరిశ్రమ మన సింగరేణి పరిశ్రమ తెలంగాణ రాష్టానికే తలమానికమైనటువంటి వనరులను ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకుంటూ వేల కోట్ల బకాయిలు కంపెనికి చెల్లించకుండా ఒక కొత్త గనిని కూడా తెరవకుండా సంస్థలు దివాలా తీయించి ప్రైవేటు వాళ్లకు అప్పగించాలని కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఈ ప్రమాదాన్ని అధిగమించాలంటే కార్మిక సంఘాలన్ని ఏకమై సంస్థ రక్షణ కోసం మెరుగైన ఒప్పందం కోసం పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.ఎ శ్రీనివాస్, బండి సీతారాములు, సూరపాక ఆశోక్, వెంగళ రవి, ఖయ్యూం, కల్యాణ్‌కుమార్, సర్వర్, రామకృష్ణచారి, షబ్బీర్, ఖాదర్, మనోహర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## అమాలోద్భవి మాత పండుగ



*చండూరురూరల్,08,డిసెంబర్,ప్రభాతవార్త:*
చండూరు మున్సిపాలిటీలోని నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అమాలోద్భవి మాత పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. నవందర్ 29వ తేదీ నుండి డిసెంబంర్ 8వ తేదీవరకు నిర్వహించిన నవదినములలో భాగంగా విద్యార్థులకు ఆటలు,పాటలునృత్యాలు,తదిర పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు నేర్చుకోవాలని ,క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈసంవత్సరం విద్యార్థులు పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలు,బేబి రాణి పాల్గొని అమూల్యమైన సందేశాన్ని అందించారు.

## బిసి విద్యార్థి, యువజనుల పోరు యాత్ర



*నకిరేకల్,08, డిసెంబర్,ప్రభాతవార్త:*
బిసి విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, బిసిగురుకులాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని, మేమెంతో మాకు అంతవాటా కావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.పాలమూరునుండి పట్నంవరకు 33 జిల్లాలు, 80 నియోజకవర్గాలలో కొనసాగుతున్న బిసి విద్యార్థి, యువజనుల పోరు యాత్రలో భాగంగా 6వ రోజు గురువారం ఉమ్మడి నల్లగొ ండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరుయా త్ర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గోగికార్ పరమేష్, విధ్యార్థి సంఘంనాయకులు నాతి మహేష్‌గౌడ్,రాష్ట్ర విద్యార్థి వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచెర్వు వెంకన్న, కుల్కచెర్వు శ్రీనివాస్,విక్రమ్,మహిళ సంఘం నాయకురాలు ముని మంజరి,వివిద కళాశాలల విద్యార్థులు, పాల్గొన్నారు.

## డ్యామ్‌ను సందర్శకులకు అందుబాటులోకి తెస్తాం



*నాగార్జునసాగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*
మోడల్ డ్యాంను అందుబాటులోకి తెస్తూ పార్కును సుందరంగా తీర్చిదిద్దుతామని ఏఈ సత్యనారాయణ తెలిపారు. గురువారం మోడల్ డ్యాం వద్ద ఉన్న పార్కును పరిశీలించారు. మోడల్ డ్యాం పునరుద్ధరణ పనులను పూర్తి చేసి డ్యాం పార్కును సందర్శకులకు అందుబాటులో తీసుకొస్తున్నాం అన్నారు. నాగార్జునసాగర్ సందర్శన కొరకు వచ్చిన పర్యాటకులు మోడల్ డ్యాంను చూసి ప్రధాన డ్యాం యొక్క నమునాను అర్థం చేసుకుంటారని అన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

*చండూరు రూరల్ ప్రభాతవార్త:*
నందికొండ 3వ వార్డులో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పక్పడ్భందీగా చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ శిరీషమోహన్‌నాయక్ అన్నారు. గురువారం వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు. బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఈ విషయాన్ని గుప్తంగా ఉంచి వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తారన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి పొంగులేటి విరాళం



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 8*
సింగరేణి మండలం తులస్యాతండాలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయానికి తెరాస నాయకులు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడి గురువారం రూ. 50వేల చెక్‌ను విరాళంగా గ్రామస్తులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో తెరాస జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, నాయకులు సపావట నాగులు, లక్క, రాములు, శ్రీను పాల్గొన్నారు

## రాజేశ్వరికి నివాళులు అర్పించిన పువ్వాడ



*వైరా,డిశెంబర్08,ప్రభాతవార్త:*
వైరా మండలం కొండకొడిమ గ్రామంలో కొండబాల రాజేశ్వరి చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు గురువారం నివాళులు అర్పించారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సతీమణి కొండబాల రాజేశ్వరి మరణించిన విషయం తెలుసుకున్న పువ్వాడ కొండకొడిమ వచ్చి కోటేశ్వరరావును పరామర్శించి ధైర్యం చెప్పారు. జేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, చింతనిప్పు కరుణాకర్‌రావు, మెదరమెట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన మధు విద్యాలయం బస్సు

*వైరా,డిశెంబర్08,ప్రభాతవార్త:*
వైరా మండలం కొండకొడిమ, ఖానాపురం క్రాస్ రోడ్డు వద్ద గురువారం



మధు విద్యాలయానికి చెందిన బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వాహనంపై వెళుతున్న భార్యభర్తలకు గాయాలు కావడంతో వైరాలో ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించారు. వివరాల్లోకి వెళితే సత్తుపల్లికి చెందిన దుగ్గిరాల శ్రీనివాసరావు, లలిత దంపతులు కొండకొడిమ గ్రామంలో పంక్షన్‌కి హాజరై వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం వైరా కోటయ్యి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

## గ్రామీణ వైద్యుడి ఆత్మహత్య

*వైరా,డిశెంబర్08,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వారర్డుకు చెందిన గ్రామీణ వైద్యులు గరిడేపల్లి రామక్రిష్ణ(55) గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఖమ్మంలో రైల్వేట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడినట్లు జిఆర్‌పి పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గత 30 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుడిగా సేవలు చేసూనత ప్రజానీకానికి



సుపరిచితులు. ఆయన మరణవార్త తెలియడంతో బిసి కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.




## బహిరంగ సభకు భారీగా తరలిరండి



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 8*
గిరిజన ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్నామని వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అన్నారు, కారేపల్లిలో గురువారం బాగం రామనరసయ్య బవనంలో వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన మండల కమిటి ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29.30, 31 తేదీలలో మహాసభలు నిర్వహిస్తున్నామని 29న ఎస్‌ఆర్‌బిజిఎన్‌ఆర్ కళాశాల ఖమ్మంలో జరిగే బహిరంగసభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగుచేసుకుంటున్న గిరిజన రైతులు తమ హకు ్కల సాదనకు పోరాడుతూనే ఉన్నారన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలలో ఎన్నో కుటుంబాలు ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నాయని కూలీలకు కూడా కూలీబంధు అమలు చేయాలని డిమాండ్ చేసారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం మహాసబలో తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొంబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, తలారి దేవప్రకాష్, ముళ్ల ఏకాంబరం, కొండబోయిన ఉమావతి, రవి, ఇస్మాయిల్, రామచంద్రు, పాపిని నాగేశ్వరరావు, రాయమల్లు, ఎర్రయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 8*
సింగరేణి మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సింగరేణి మండల విలేకరులు వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్‌ను ఖమ్మంలో కలసి వినతిపత్రం అందజేసారు, జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ప్రెస్‌క్లబ్ కార్యాలయ ఏర్పాటుకు సంబందించి సమస్యలను పరిష్కరించాలని ఎంఎల ఏను అడగ్గా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలేకరులు భీమవరపు శ్రీనివాసరావు, కొండపల్లి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, ఎ వెంకటాచారి, పి నాగేశ్వరరావు, డి కృష్ణ, రామునాయక్, బాలునాయక్, కొత్తూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, బి అశోక్, కందుల ప్రసాదరావు, పాలిక శ్రీనివాసరావు, కళ్యాణ్, నరేష్,ముక్కావెంకటేశ్వర్లు,రాంకిషోర్‌నాయక్,బాషా పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 8*
కారేపల్లిలో శుక్రవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు లావుడా ్య రాములు నాయక్ హాజరు కానున్నట్లు మండల తెరాస అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలు తెలిపారు గురువారం కారేపల్లిలో పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని జైత్రాంతండాలో 10 గంటలకు చర్చిని ప్రారంబించిన అనంతరం కారేపల్లిలో 12 గంటలకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేయనున్నట్లు చెప్పారు మండల ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

# నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 70 కోట్లు మంజూరు

సత్తుపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాల్లో రోడ్లు మరియు భవనాల శాఖ నుండి రూ. 70 కోట్ల నిధులు మంజూరుపట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతనంగా బీటీ రోడ్ల నిర్మాణాలకు, మరమ్మత్తులకు రూ. 70 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.

***తల్లాడ మండలానికి...*** తల్లాడ నుండి భద్రాచలం రోడ్డు వైపు రోడ్డుకు రూ. 1.6 కోట్లు, రామానుజవరం గ్రామం నుండి ముచ్చవరం వయా లక్ష్మీపురం రోడ్డుకు రూ. 1.8 కోట్లు, నరసింహారావుపేట నుండి గోపాలపేట రోడ్డుకు రూ. 1.3 కోట్లు, పీడబ్ల్యూడి రోడ్ నుండి నూతనకల్ వరకు వయా నూతనకల్, గూడూరు రోడ్డుకు రూ. 1.2 కోట్లు, పిడబ్ల్యూడి రోడ్డు నుండి లోకవరం వరకు బిల్లుపాడు, రేజర్ల, గూడూరు గ్రామాల రోడ్డుకి రూ. 70 లక్షలు, తల్లాడ నుండి పినపాక రోడ్డుకు రూ. 2.5 కోట్లు, మిట్టపల్లి నుండి పెద్దకోరుకొండి వయా ముద్దునూరు, కుర్నవల్లి, కలకొడిమ రోడ్డుకు రూ. 1.9 కోట్లు, మల్లవరం నుండి గంగదేవిపాడుకు రూ. 9 కోట్లు, నూకాలంపాడు నుండి జెన్నారం వరకు వయా బాలపేట రోడ్డుకు రూ. 2.5 కోట్లు



ఇలా నూతన రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులకు రూ. 22 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.

***కల్లూరు మండలానికి....***లోకవరం నుండి పెనుబల్లి రోడ్డుకు వయా లోకవరం, కల్లూరు, బత్తులపల్లి, పుల్లయ్య బంజర, కప్పలబంధం, బ్రహ్మలకుంట, తాళ్ళపెంట గ్రామాలలో రోడ్డుకు రూ. 5.6 కోట్లు, పాయ్‌పూర్ నుండి పెద్దారం రోడ్డుకు వయా పాయ్‌పూర్, ముచ్చవరం, యజ్ఞనారాయణపురం, చెన్నూరు, రావికంపాడు రోడ్డుకు రూ. 61 లక్షలు, పెద్దకోరుకొండి నుండి ఎర్రంపాడు రోడ్డుకు వయా పెద్దకోరుకొండి, వెన్నవల్లి రోడ్డుకు రూ. 2.1 కోట్లు, కల్లూరు నుండి మచిలీపట్నం రోడ్డు వయా కల్లూరు, పేరువంచ, ముగ్గ వెంకటాపురం, ముత్తగూడెం రోడ్డుకు రూ. 4.8 కోట్లు, పాయ్‌పూర్ నుండి మునుకొల్లు రోడ్డు వరకు వయా పాయ్‌పూర్, మునుకొల్లు రోడ్డుకు రూ. 4 కోట్లు మొత్తం రూ. 17 కోట్ల 11 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

***పెనుబల్లి మండలానికి...***అప్రోచ్ రోడ్డు నుండి లంకాసాగర్ రోడ్డుకు రూ. 1.9 కోట్లు, బూరుగుగూడెం నుండి లంకపల్లి రోడ్డుకు రూ. 2.1 కోట్లు, సత్తెమ్మగుడి వద్ద నుడి విఎం. బంజర్ వరకు వయా గణేష్‌పాడు ఎల్ఎస్ బంజర్, కెఎం. బంజర్ రోడ్డుకు రూ. 2.6 కోట్లు, ఉప్పలచిలక, భవన్నపాలెం వయా ఉప్పలచిలక, పార్థసారథిపురం, భవన్నపాలెం రోడ్డుకు రూ. 1.3 కోట్లు, పెనుబల్లి నుండి అడసర్లపాడు రోడ్డు వరకు రూ. 1.1 కోట్లు మొత్తం రూ. 9 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.

***వేంసూరు మండలానికి...***సత్తుపల్లి నుండి వేంసూరు రోడ్డుకు వయా సత్తుపల్లి, సిద్దారం, సిద్దారం, సదాశివునిపాలెం, భీమవరం, మర్లపాడు రోడ్డుకు రూ. 13.70 కోట్లు, లంకపల్లి నుండి వేంసూరు రోడ్డు వరకు వయా లంకపల్లి, పల్లెవాడ, చౌడవరం, చౌడవరం తండా, ఎర్రగుంట, వేంసూరు రోడ్డుకు రూ. 50 లక్షలు, రాయుడుపాలెం నుండి అమ్మపాలెం రోడ్డు వరకు రూ. 1.5 కోట్లు మొత్తం రూ. 15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

***సత్తుపల్లి మండలానికి..*** కిష్టారం నుండి పెంట్లం రోడ్డు వరకు వయా కిష్టారం, చెరుకుపల్లి రోడ్డుకు రూ. 3.1 కోట్లు, తాళ్ళమడ నుండి లింగాలపల్లి రోడ్డు వరకు వయా రామానగరం, తాళ్ళమడ రోడ్డుకు రూ. 1.8 కోట్లు మొత్తం రూ. 4.9 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు.




## జేవీఆర్ ఓసీను సందర్శించిన తెలంగాణ బొగ్గు గుని కార్మిక సంఘం నాయకులు



సత్తుపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గురువారం జేవీఆర్ ఓసీను సందర్శించారు. ఈ సందర్భంగా జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్లే డేలు, మౌలిక సదుపాయాలు, సిహెచ్‌పి ఉద్యోగుల యాక్టింగ్‌లు, ఇన్సెంటివ్ విషయమై పీఓ ఎస్. వెంకటాచారితో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామి ఇచ్చినట్లు తెలిపారు. సత్తుపల్లిలోని క్వార్టర్స్‌ను అర్హులైన వారికి కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా అలాట్మెంట్ చేసే విధంగా కృషిచేసినందుకు ఉద్యోగులు యూనియన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరి జేఎస్ఆర్. మూర్తి, వివిధ కమిటీ మెంబర్లు ఏ. చెన్నకేశవరావు, గణపనేని శ్రీనివాసరావు, టి. ఉపేంద్రాచారి, కూనం వెంకటేశ్వర్లు, కంచె శ్రీనివాస్, శ్రీధర్, సందీప్, బారోత్ శ్రీనివాస్, కోటి. టి. రాంబాబు, నరేందర్, యూసుఫ్, రత్నాకర్, ఐవి. రెడ్డి, పొట్టి కిరణ్, రఘువీర్, గుమ్మడి, కెవి. రావు, శ్రీనివాస్, అబ్రూజ్, రమేష్ నాయక్, రాజశేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుకు స్పందించిన యువత



కల్లూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ఓటర్ నమోదుకు స్పందన అనుకూలంగా లభిస్తుంది. మండలంలో 62 పోలింగ్ బూత్‌లలో మార్పులు, చేర్పులు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదుకు 1130 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. ఓటర్ నమోదుకు మండలంలో నవంబర్, డిసెంబర్ నెలలో ఓటర్ నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. దీనికి గాను కళాశాలలు, గ్రామపంచాయితీ కార్యాలయాలు, గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. దీని వలన గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంత ప్రజల నుండి పూర్తి స్థాయిలో స్పందన లభించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## మండలంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ



కల్లూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త

మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న రోడ్లు, రహదారుల మరమ్మత్తులకు రూ. 17 కోట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో మంజూరైనట్లు ఆర్అండ్‌బి మండల శాఖ అధికారి రవిచంద్ర గురువారం తెలిపారు. పాయ్‌పూర్ నుంచి మునుకుళ్ళ రోడ్డుకు రూ. 4 కోట్లు, లోకవరం నుంచి పెనుబల్లి రోడ్డుకు రూ. 5.25 కోట్లు, పాయ్‌పూర్ నుంచి పెద్దారం రోడ్డుకు రూ. 0.61 కోట్లు, మచిలీపట్నం నుంచి నూజివీడు వయా కల్లూరు రోడ్డుకు రూ. 4.4 కోట్లు, పెద్దకోరుకొండి నుంచి ఎర్రమాడు రోడ్డుకు రూ. 2.21 కోట్లు మంజూరైనట్లు అధికారి తెలిపారు. ఈ నిధులతో త్వరలో రోడ్డు నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

## మహిళలపై హింసను అరికడదాం



తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 8

తల్లాడలోని కెఎస్ఎం జూనియర్ కళాశాలలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల కార్యదర్శి సేలం పకీరమ్మ అధ్యక్షతన మహిళలపై హింస-మానవ హక్కులు అనే అంశంపై గురువారం సెమినార్ జరిగింది. ఆ సంఘ జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సమాజంలో అంతరిక్షంలో మహిళలు ప్రయోగాలు చేస్తున్నారని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందున్న మహిళలపై నేటికీ వివక్ష కొనసాగుతుందన్నారు 40శాతం మంది మహిళలు గృహ హింసకు గురౌతున్నారని చెప్పారు. చిన్నపిల్లలపై వృద్ధులపై జరుగుతున్న అత్యాచారాలకు సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. స్త్రీలను దేవతలుగా పూజించే ఈ సమాజంలో స్త్రీలపై వివక్ష కొనసాగటం, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ బిల్లును చట్టం చేయలేకపోవడం అత్యాచారాలకు కారణమైన మాదక ద్రవ్యాలను, పోర్న్ వెబ్‌సైట్లను నియంత్రించకపోవడం హింసకు కారణమైన వ్యక్తులపై కఠిన చట్టాలు లేకపోవడం కారణంగానే జరుగుతున్నాయని వీటిని అరికట్టటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

నాగార్జునసాగర్, ప్రభాతవార్త:



నందికొండ 3వ వార్డులో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పక్పడ్బందీగా చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ శిరీషమోహన్‌నాయక్ అన్నారు. గురువారం వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు. బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఈ విషయాన్ని గుప్తంగా ఉంచి వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తారన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## బిజెపి విజయంతో తల్లాడలో సంబురాలు



తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 8

గుజరాత్‌లో బిజెపి విజయం పట్ల ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆద్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రింగ్‌రోడ్ సెంటర్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి అదికారంలోకి వస్తుందని చెప్పారు. గుజరాత్ రాష్ట్రంలో ఏకదాటిగా ఏడో దఫా కూడా అధికారంలోకి వచ్చామని దీమా వ్యక్తం చేసారు. గుజరాతి ప్రజలు మరొక్కసారి దేశభక్తిని చాటుకున్నారని చెప్పారు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా తమ పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ నేతృత్వంలో అదికారంలోకి వస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కూడా ఎన్నికలు ఎపుడు వస్తే బాజపాకు ఓట్లు వేద్దామని కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుద్దనపూడి శ్రీనివాసరావు, బాలాజీ నాయక్, గాదె కృష్ణారావు, రాయల రమేష్ పాల్గొన్నారు.

## సిపిఎం పోలిట్ బ్యూరోను కలసిన మండల నేతలు



తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 8

సిపిఎం పొలిటీ బ్యూరో సభ్యులు, తెలంగాణ పార్టీ ఇంచార్జి రాఘవన్‌ను వ్యకాస ఆలిండియా కార్యదర్శి బి వెంకట్, కేరళ రాష్ట్ర కమిటి సబ్యులు, వ్యకాస రాష్ట్ర కార్యదర్శి చంద్రన్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతితో కలసి గురువారం కలిసారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గణేస్‌నాయక్‌కు ల్యాప్‌టాప్ వితరణ



*ముదిగొండ,డిసెంబర్ 8, ప్రభాతవార్త :*

ప్రభుత్వ జూనియర్ కళాశాల ముదిగొండలో ఇంటర్ 2019-22వ సంవత్సరంలో చదివి కాలేజ్ టాఫర్‌గా నిలిచిన బానోత్ గణేష్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలికట్ (కేరళ)లో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. బానోతు గణేస్ నాయక్ బాణాపురం తండాకు చెందిన 75శాతం అంద విద్యార్థికి ఉత్తర అమెరికా తెలుగు సంఘం (టనా) వారు ల్యాప్‌టాప్ వితరణగా అందజేశారు. ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావుల అభ్యర్ధన మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్‌కు రూ. 45వేలు విలువచేసే ల్యాప్ టాప్‌ను అందజేశారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో టనా అధ్యక్షులు అంజయ్యచౌదరి, పూర్వ అధ్యక్షులు జయశేఖర్, తాళ్ళూరి శృంగవరపు నిరంజన్, సామినేని రవి, తదితరుల చేతుల మీదుగా గణేష్ తల్లిదండ్రులు లక్ష్మీ, మల్లయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ముదిగొండ జూనియర్ కళాశాలలో చేరి ఉత్తమ ప్రతిభ కనపరిచిన పేద విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సాయం ఇప్పించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు గురునత పెట్టుకోవాలని వారన్నారు.

## భూమి హక్కుపత్రం కోసం కదిలిన ఏజెన్సీ రైతులు



*మహబూబాబాద్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో సమానంగా గిరిజనేతరులమైన మేము పోడు భూములను సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని రైతులు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో రైతులు గిరిజనేతరుల రైతు సేవాసంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కొంత మంది గిరిజనులతో పాటు గిరిజనేతర రైతులకు హక్కు పత్రాలు ఇవ్వగా ఇంకా ఏజెన్సీ ప్రాంతంలో వేలల్లో రైతులు పోడు భూములకు హక్కు పత్రాలు లేక ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో 2005 సంవత్సరం కన్నా ముందు నుండి పోడు భూములను చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చి సుమారు 9 సం॥లు కావస్తున్నా హామీలు తప్ప అమలు కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జిలాల్లలోని గూడూరు, గంగారం, కొత్తగూడ, బయ్యారం ప్రాంతాల నుండి హక్కు పత్రాలు పొందని రైతులు సుమారు 5 వేల మంది స్వచ్ఛందంగా ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు అందచేశారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేసి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యార్థులతో కలిసి సంఘ నాయకులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావల్సిన ఫీజు రీయంబర్స్‌మెంటు బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలకు భవనాలు నిర్మించాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు వసతి గృహాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు.

## వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహాసభలపై విస్తృత ప్రచారం



*తిరుమలాయపాలెం,డిసెంబర్ 8, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఈ నెల 29,30,31న జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేయటంలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో భారీ ఫ్లెక్సీలు వాల్ రైటింగ్ కరపత్రాలు డోర్ పోస్టర్లు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న కమ్యూనిస్టు భావాలు కలిగిన వ్యక్తులను ఆకర్షించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతులను ఎంతగానో ఇబ్బందులు గురిచేస్తూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా రైతులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల పండించిన పంటను వారే ధర నిర్ణయించేందుకు సీపీఎం పార్టీ కృషి చేస్తుందని అని అన్నారు. దేశంలో ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలో తమ ధరను నిర్ణయించే వారికి హక్కు ఇచ్చి దేశాన్ని కాపాడుతున్న రైతుకు పంట పండించిన గిట్టుబాటు ధరలు నిర్ణయించే అధికారం ఇవ్వలేదని రైతు పండించిన పంటకు పంట ధర నిర్మించేంతవరకు మా ఉద్యమాల ఆగమని పప్పులు ఉపేందర్ అన్నారు. ఖమ్మంలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పద్మనాబుల సుధాకర్ సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, మండల నాయకులు పప్పుల ప్రసద్, పిట్టల పాపారావు, లింగస్వామి, కాంపాటి చిన్నబాబు, తదతరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ అర్హుల అందరికి ఈ కేవైసీ తప్పనిసరి

*ముదిగొండ,డిసెంబర్ 8, ప్రభాతవార్త :*



ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈకేవైసీ అనుసందానంపై ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ఆరోగ్యమిత్ర అవగాహన కార్యక్రమంలో కిషోర్, వైద్య అధికారులు అరుణాదేవి మాట్లాడుతూ... మండలంలో ఆరోగ్యశ్రీ అర్హులందరూ కూడా ఈకేవైసీ తప్పనరి చేయించుకోవాలని గ్రామాల్లో ఆరోగ్యశ్రీ అర్హులందరినీ ఈకేవైసీ చేయించుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న అర్హుల కుటుంబాల్లో అందరితో ఈ కేవైసీ చేయించాలన్నారు. ఈ కేవైసీ చేయించుకునేందుకు ఆరోగ్యశ్రీ అర్హులు వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు. ఈవేవైసీ అనుసందానాన్ని త్వరతగతిన వైద్య సిబ్బంది పూర్తి చేయాలని సూచించారు. ఈ సమవేశంలో వల్లబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధర్మేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లికుదరు వద్దు దంతాలపల్లిలోనే ఉండాలి



*దంతాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

గతంలో బొడ్లాడ గ్రామం నెల్లికుదురులో ఉన్నది. అయితే ప్రభుత్వం నూతన మండలాలు ఏర్పాటుచేయడంతో దంతాపల్లి గ్రామం మండల కేంద్రంగా ఏర్పాటయింది. గ్రామాల విభజనలో భాగంగా బొడ్లాడ గ్రామాన్ని దంతాలపల్లి మండలంలో అధికారులు కలిపారు. ఇదంతా గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎవరి పనులు వారే చేసుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలోనే గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నెల్లికుదురు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే దంతాలపల్లి మండలంలో కలిపిన బొడ్లాడ గ్రామాన్ని మళ్లీ నెల్లికుదురు మండలంలో కలిపేందుకు కృషి చేస్తానని చెప్పటంతో గురువారం మండలంలోని బొడ్లాడ గ్రామ సర్పంచ్ మండ సుశ్మిత ఆధ్వర్యంలో గ్రామస్థులతో పాటు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామాన్ని మళ్లీ నెల్లికుదురు మండలంలో కలపకుండా దంతాలపల్లి మండలంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చేసిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డిమాండు చేశారు.




## వ్య.కా. రాష్ట్ర మహసభలను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

ఈ నెల 29,30,31 తేదీలలో ఖమ్మం నగరం నందు జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు పట్టణ సిపిఎం పార్టీ కమిటీ సమావేశం మన్నె లింగారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏటుకూరి రామరావు మాట్లాడుతూ డిసెంబర్ 29న ఖమ్మం నగరం నందు లక్ష మందితో భారీ ప్రదర్శన జరుగుతుందని ఆయన చెప్పారు. రెండు లక్షల మందితో బహిరంగసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ బహిరంగసభకు ముఖ్యఅతిధిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో పాటు రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్‌లు హజరౌతారని ఆయన చెప్పారు. ఈ మహసభలలో ప్రధానంగా సన్న,చిన్నకారు రైతల సమస్యలు, వ్యవసాయ కార్మికుల సమస్యలు, పంటకు గిట్టుబాటు ధరలు తదితర విషయాల పై చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణను రూపొందిస్తారని ఆయన చెప్పారు. ఈ మహసభలకు వ్యవసాయ కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, నాయకులు కూచిపూడి శ్రీదేశి, తెల్లమేకల శేషుబాబు, రావెళ్ళ అజయ్‌కుమార్, కేవిచారీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



*నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంకు చెందిన నిరుపేద రాచకొండ వెంకటరమణ (48) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు వెంకటరమణకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడు వెంకటరమణ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో నేలకొండపల్లి కిరాణా వర్తక సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు, ఇతర గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.54,218లు విరాళాలు సేకరించి గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు అందచేసారు. ఆర్థిక సహాయం అందచేసిన దాతలకు మృతుడు వెంకటరమణ కుమారుడు రాచకొండ అయ్యప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ రేగూరి హనుమంతరావు, వాసవి క్లబ్ ప్రతినిధులు దోసపాటి చంద్రశేఖర్, కొత్తా కరుణ, తెల్లాకుల అశోక్, ఆర్టీఐ కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

*బయ్యారం డిసెంబరు 8 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు జిఓ నెంబరు 317 భాదితులకు వారు చేసుకున్న అప్పీల్లను పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని టియుటిఎఫ్ జిల్లా అద్యక్షుడు మురళీకృష్ణ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బి కృష్ణమార్తి అద్యక్షతన గురు వారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడుతూ ఉద్యోగ పాధ్యాయులకు ఇవ్వవల్సిన 3డిఏలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు.

# మండలంలో ప్రభుత్వ విప్ రేగా విస్తృత పర్యటన

## -అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**పినపాక, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని గోపాల్‌రావుపేట, పినపాక గ్రామాలలో రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గడ్డంపల్లి గ్రామంలో రూ.14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించుకున్న మూడు సీసీ రోడ్లుతో పాటు రెడ్డిపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లును ఏడూళ్ళ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో రూ.20లక్షలతో నిర్మించుకన్న సీసీ రోడ్లను ప్రారంభించారు. పంచాయతీలో నూతనంగా ఆధునికరణతో నిర్మించిన బస్టాండ్, గ్రంథాలయాలను ప్రభుత్వ విప్ రేగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో పట్టణాల అభివృద్ధి కాకుండా మారుమూల గ్రామాలలో సైతం మౌళిక వసతులు కల్పిస్తూ ప్రజలకు కావాల్సిన రహదారులు, విద్య, వైద్యం, మంచినీరు ఉచితంగా అందించడమే కాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతూ గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి సీఎం కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి పేద, మధ్యతరగతి ప్రజల కోసం అమలుపరచడం జరుగుతుందన్నారు. రైతులు కోసం రైతు బంధు, రైతు భీమాతో పాటు గిట్టుబాటు ధరలు అందించడమే కాకుండా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందనాన్నరు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి పెద్దపీట వేస్తూ సీఎం కేసిఆర్ అత్యధిక నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులను చేపట్టడమే కాకుండా గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పల్లెలో వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలతో, డంపింగ్‌యార్డ్‌లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించడమే కాకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం కృషి చేస్తున్నదాన్నారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తుందని అన్నారు. అందుకోసం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నారని, అదేవిధంగా సీఎం కేసిఆర్ చొరవతో పినపాక నియోజకవర్గంలో అన్ని గ్రామాల అబివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్ ఆర్గ నిర్దేశకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఏసీఎస్ చైర్మన్ రవిశంకర్, వర్మ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు కోరం రజిని, బాడిస మహేష్, మొగిలిపల్లి నరసింమారావు, ఎంపీటీసీలు సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కొల్లేటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, బుల్లి బాబు, ముక్కు వెంకట నర్సా రెడ్డి, అధికారులు, తహసిల్దార్ ఉషాశారద, ఎంపీవో మత్తిని శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రభుత్వ శాఖల అధికారులు పార్టీ అభిమానులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 307 పాఠశాలల్లో వచ్చే ఏడాది మార్చి వరకు పనులు పూర్తి చేయాలి

## - ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్

**కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**

మన ఊరు - బన బడి కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన 12 అంశాలతో పాఠశాలలను పూర్తి స్థాయిలో ప్రారంభించడానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ నెలాఖరు వరకు జిల్లాలో 61 పాఠశాలలను ప్రారంభోత్సవానికి అన్ని హంగులతో సిద్ధం చేయాలని అన్నారు. ఈ 61 మోడల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనపై డీఈవో చెక్‌లిస్టు తయారు చేసి నివేదికలు అందజేయాలన్నారు. 368 పాటశాలల్లో ఈ నెలాఖరు వరకు 61 పాఠశాలలు ప్రారంభించనుండగా మిగిలిన 307 పాటశాలలు వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, పీఆర్ ఈఈ సుధాకర్, ఇరిగేషన్ ఈఈ సురేష్, గిరిజన సంక్షేమశాఖ ఈఈ తానాజీ, అన్ని మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి
## పట్టా పాస్‌బుక్ లేక పోయినా కొనుగోలు చేయాలి

**కరకగూడెం,ప్రభాతవార్త:**

కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జీసీసీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ కర్ణాటి వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన వసుతుల తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చే రైతులు తాలు,గింజలు,పొల్లు లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.తేమ తప్పని సరి 17 శాతం లోపు ఉంటే రైతుల నుంచి మొత్తం ధాన్యం సేకరిస్తామని,రైతులు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు విజ్ఞప్తిచేశారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని



వాహనాల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని,క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు,సంభందిత పట్టాపాస్ పుస్తకం లేని రైతులు ఆందోళన చెందవద్దని పాస్‌బుక్ లేక పోయినా వ్యవసాయ అధికారి వద్ద నుంచి దృవికరణ పత్రం తీసుకు వస్తే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.ఏగ్రేడ్ రకం రూ.2060 కామన్ రకం రూ.2040 ధర నిర్ణయించి నట్లు తెలిపారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇబ్బంది రాకుండా చూడాలని జీసీసీ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఉషాశారద,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్లకు గౌరవ వేతనాలు ఇవ్వాలి

**కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్నభోజనం వండుతున్న వర్కర్లకు ప్రకటించిన విధంగా గౌరవ వేతనం ఇవ్వాలని మిడ్డేమిల్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మీ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. రూ.3 వేల గౌరవ వేతన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. గౌరవ వేతన పెంపు హామీ, పెండింగ్ బిల్లుల విడుదల, ఇతర సమస్యలపై విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, జంపాల రవీందర్‌లు పాల్గొన్నారు.




